ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట	: 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు	: 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు	: 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్ళపల్లి	: 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు	: 99890 59755



చిత్తూరు సమీపంలోని తేనబండ కల్వర్టు వద్ద వాగులో చిన్నారులు ఈతాటలు

పొంచివున్న ప్రమాదం

● పిల్లల సరదా కాకూడదు విషాదం







చిత్తూరు అర్బన్,అక్టోబరు24 (ఆంధ్రజ్యోతి):కొన్ని రోజులుగా ఎగువ ప్రాంతాలతో పాటు చిత్తూరు పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు నీవా నది పొంగిపొర్లుతోంది. వీధులతో పాటు పరివాహక ప్రాంతాల్లోని ఇళ్లలోకి వర్షపు నీరు చేరుతున్నాయి. ఈ నేపథ్యంలో పిల్లలు సరదాగా నీవానది వరదనీటితో పాటు కల్వర్టు ప్రాంతాల్లో ఈతాడేందుకు ఉత్సాహం చూపుతున్నారు.వంకలో ప్రవాహం చిన్నగా వుండడంతో పిల్లలు ఆటలాడుకుంటున్నారు. ఒక్కోసారి ప్రవాహం పెరిగి పిల్లలు కొట్టుకుపోయే ప్రమాదం ఉంది కాబట్టి తల్లి దండ్రులు జాగ్రత్త వహించాలని నగరపాలక కమిషనర్ నరసింహ ప్రసాద్ సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, వంకల వద్ద పిల్లలు ఆడుకోవడానికి వెళితే కుటుంబీకుల్లో ఎవరో ఒకరు వారికి తోడుగా వెళ్లాలని చెప్పారు.ప్రమాదాలు జరిగాక ఎవరూ చేసేదేం లేదని, కాబట్టి ముందు జాగ్రత్త తీసుకోవడం మేలని వివరించారు.

పోలీసు బైక్ కొట్టేశాడు!

చిత్తూరు అర్బన్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): సాధారణంగా ప్రజల వాహనాలు దొంగతనానికి గురైతే పోలీసులు కనిపెట్టి బాధితులకు ఇస్తారు. అయితే కానిస్టేబుల్ బైకునే ఓ దొంగ కొట్టేశాడు. ఆ వివరాలను రెండో పట్టణ సీఐ నెట్టికంఠయ్య వివరించారు. గుడిపాల మండలం చింతగుటూరుకు చెందిన వెంకటేశ్ చిత్తూరులో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 15వ తేదీన తన హోండా డ్రీమ్ నియో ద్విచక్రవాహనాన్ని గిరింపేట దుర్గమ్మ ఆలయ సమీపంలో ఉన్న పెట్రోల్ బంకులో పార్కు చేశాడు.మరుసటి రోజు వచ్చి చూడగా వాహనం కనపడలేదు. దీంతో శుక్రవారం ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వేదాంతపురంలో విషాదం..!

7లో

ఈతకు వెళ్లిన ఏడుగురిలో ముగ్గురు గల్లంతు.. ఓ బాలుడి మృతి



ప్రైవేటు బస్సుల వేగానికి కళ్లెమేదీ?

ఈశాన్య రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్లు, ఎఫ్‌సీలు - డొల్ల తనిఖీలతో రోడ్లపై ఫిట్‌లెస్ వాహనాలు

చిత్తూరు, ఆంధ్రజ్యోతి

- గత ఏడాది మే 19న బెంగళూరు నుంచి అమలాపురం వెళుతున్న మార్నింగ్ స్టార్ ట్రావెల్స్ బస్సుకు రేణిగుంట వద్ద రెండు టైర్లు పేలి వెనుక భాగం దగ్ధమైంది. ఈ ఘటనలో దాదాపు 10మంది తీవ్రంగా గాయపడ్డారు.
- ఈ ఏడాది జనవరిలో చిత్తూరు నగర శివారు ప్రాంతమైన గంగాసాగరం వద్ద ఓ అర్ధరాత్రి తిరుపతి నుంచి మధురై వెళ్తున్న ఓ ప్రైవేటు బస్సు టిప్పర్‌ను ఢీకొంది.ఈ ప్రమాదంలో నలుగురు మృతి చెందగా 13 మందికి గాయాలయ్యాయి.
- ఈ ఏడాది ఫిబ్రవరి 2న నగరి మున్సిపాలిటీ పరిధిలోని సాయిబాబా గుడి సమీపంలో జరిగిన ప్రమాదంలో భారతి బస్సు నుజ్జునుజ్జయింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా 10మంది తీవ్రంగా గాయపడ్డారు.

కర్నూలు జిల్లా చిన్న టేకూరు వద్ద శుక్రవారం తెల్లవారుజామున కావేరి ట్రావెల్స్ ఏసీ స్లీపర్ బస్సు దగ్ధమై 20మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన మరోసారి ప్రయాణికుల భద్రతను చర్చనీయాంశం చేసింది.ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అప్పుడప్పుడూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా ప్రైవేటు బస్సుల వేగానికి రవాణా శాఖ అధికారులు కళ్లెం వేయలేకపోతున్నారన్న విమర్శలున్నాయి. గంటకు 100 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో వెళ్ళడం, బస్సు పూర్తిస్థాయిలో కండిషన్ లేకపోవడం వంటి కారణాలతో తరచూ ప్రమాదాలు జరిగి ప్రయాణికుల ప్రాణాలు గాల్లో కలసిపోతున్నాయి.నామ మాత్రపు తనిఖీలతో, అప్పుడప్పుడూ జరిమానాలతో రవాణా శాఖ అధికారులు సరిపెట్టేస్తున్నారన్న ఆరోపణలున్నాయి.పెద్ద ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రం ఒకట్రెండు రోజులు తనిఖీలతో హడావుడి చేస్తున్నారని వారిపై అపప్రధ వుంది.అదీకాక ఇతర రాష్ట్రాల్లో ట్యాక్సులు తక్కువగా వుండడంతో 80 శాతం ప్రైవేటు బస్సులకు మిజోరాం, నాగాలాండ్, అరుణాచల ప్రదేశ్, డయ్యూ డామన్ ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్లు చేసి అక్కడే ఇన్సూరెన్సు, ఎఫ్‌సీలు తీసుకుంటున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా మీదుగా వివిధ ప్రాంతాలకు తిరుగుతున్న బస్సులను రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రాంతానికి వెళ్ళి రవాణా శాఖ అధికారులు తనిఖీ చేసి కండిషన్ బాగుందని ధృవీకరించిన తర్వాతనే రోడ్డుపైకి రావాలి. అయితే బస్సులు ఇక్కడ రోడ్లపైన తిరుగుతుండగానే అక్కడ లంచాలిచ్చి ఎఫ్‌సీలు తెచ్చుకుంటున్నారనే విమర్శలు చాలాకాలంగా వున్నాయి.ప్రస్తుతం రోడ్లపైన తిరుగుతున్న బస్సుల్లో ఎన్నింటికి ఎఫ్‌సీ వుంది, ఎన్నింటికి ఇన్సూరెన్సు వుంది, ఎన్నింటికి ఫైర్ డిటెక్షన్ అలారాలున్నాయి అనే విషయం ఇక్కడ రవాణా శాఖ అధికారులకు తెలియడంలేదు.



రేణిగుంట వద్ద గత ఏడాది జరిగిన ప్రమాదంలో దగ్ధమైన బస్సు

CTBTA DATE 25-10-2025

TODAY'S LIVE BIRDS & CHICKEN PRICES

CHITTOOR TIRUPATI BROILER TRADERS ASSOCIATION

టుడే సప్లై రేట్ 119/-	డ్రెస్డ్ స్కిన్‌తో 215/-
రిటైల్ లైవ్ బర్డ్ 144/-	స్కిన్‌లెస్ 240/-

జాగ్రత్తలు తీసుకుందాం

● ప్రైవేటు బస్సుల్లో ప్రయాణించేటప్పుడు రిజిస్ట్రేషన్, లైసెన్సు వివరాలను చెక్ చేయండి.ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉందేమో అడగండి. ● డ్రైవర్ స్థితిని గమనించండి. మత్తులో ఉన్నట్లు లేదా అలసటగా వున్నట్టు కనిపిస్తే ఆ బస్సులో ప్రయాణం చేయకండి. ● బస్సు బయల్దేరే ముందు లోపల ఎగ్జిట్ డోర్, ఫైర్ అలారమ్ గురించి తెలుసుకోండి. ● ప్రమాదకర వస్తువులైన గ్యాస్ సిలిండర్లు, కెమికల్స్ మొదలైనవి తీసుకెళ్లకండి.

ఆరు నెలల్లో 125 బస్సులపై కేసులు

నిత్యం వాహనాలను తనిఖీ చేస్తున్నాం. ఆరు నెలల్లో సుమారు 125 ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదు చేశాం. మన రాష్ట్రంలో తిరిగే ప్రైవేటు బస్సులు చాలావరకు ఇతర రాష్ట్రాల్లో రిజిస్ట్రేషన్‌తో ఉన్నాయి. -నిరంజన్‌రెడ్డి, డీటీసీ, చిత్తూరు

టమోటా ధరల దోబూచులాట

వర్షంతో దెబ్బతిన్న పంట - రైతులను ముంచుతున్న వైరస్

వి.కోట, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): టమోటా ధరలు రైతులతో దోబూచులాడుతు న్నాయి.ఈ ఏడాది టమోటాలకు నిలకడైన ధరలు లేకపోవడంతో సాగు చేసిన రైతాంగం తీవ్ర నష్టాలను చవిచూడాల్సి వచ్చింది.వారం రోజులుగా వర్షం విడవకుండా కురుస్తుండడంతో టమోటా తోటలకు వైరస్ సోకుతోంది.దాని బారి నుంచి తోటలను కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడుతుంటే ధరలో నిలకడ లేకపోవడం రైతుల కంట కన్నీరు తెప్పిస్తోంది. వి.కోట వ్యవసాయ మార్కెట్‌కు వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వానలతో టమోటాలు రాకపోవడంతో ధరలు పెరిగాయి. బుధవారం 15 కిలోల బాక్స్ రూ. 600 పలికింది. గురువారం వాన తగ్గుముఖం పట్టడంతో కొంత వరకు టమోటాలు మార్కెట్‌కు చేరడంతో ధరలు కాస్త తగ్గి బాక్స్ రూ. 400 పలికింది. అదే శుక్రవారం వాన పూర్తిగా తగ్గడంతో దిగుబడులు పెరిగి ధరలు పూర్తిగా పతనమయ్యాయి. నాణ్యమైన టమోటాల బాక్స్ రూ. 200 పలుకగా, నాణ్యత లేనివి రూ. 100 మాత్రమే పలికాయి.



32 మండలాల్లో వర్షం

చిత్తూరు కలెక్టరేట్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఉపరితల ఆవర్తనం ప్రభావంతో గడిచిన 24 గంటల్లో జిల్లావ్యాప్తంగా 32 మండలాల్లో తేలికపాటి నుండి బలమైన వర్షం కురిసింది. అత్యధికంగా కార్వేటినగరంలో 96.4 మిమీ, అత్యల్పంగా రామకుప్పంలో 3.2 మిమీ వర్షం కురిసింది. మండలాలవారీగా పెనుమూరులో 80.8, శ్రీరంగరాజపురంలో 80, నగరిలో 68.8, పుంగనూరులో 56.8, గంగాధరనెల్లూరులో 47.2, గంగవరంలో 46.4, పెద్దపంజాణిలో 44.6, పూతలపట్టులో 42.6, సోమలలో 41.0, చౌడేపల్లెలో 40.2, ఐరాలలో 39.2, నింద్రలో 35.6, విజయపురంలో 35.2, గుడిపాలలో 33.8, వెదురుకుప్పంలో 31.4, పలమనేరులో 27.8, పాలసముద్రం, రొంపిచెర్ల, చిత్తూరు రూరల్ మండలాల్లో 24.2, చిత్తూరు అర్బన్‌లో 20.4, తవణంపల్లెలో 18.4, సదుంలో 17.4, పులిచెర్లలో 16.8, కుప్పంలో 15, యాదమరిలో 14.8, వి.కోటలో 13.2, బైరెడ్డిపల్లెలో 11.8, శాంతిపురంలో 11.6, గుడుపల్లెలో 7.6, బంగారుపాళ్యంలో 6.6 మిమీ వర్షపాతం నమోదయ్యింది.

ఐదుగురిపై నేర నిర్ధారణ

● కఠారి దంపతుల హత్యకేసులో 16మందికి ఉపశమనం

● 27న వెలువడనున్న తుది తీర్పు

ఐదుగురు నిందితులను కస్టడీలోకి తీసుకుంటున్న పోలీసులు



చిత్తూరు లీగల్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు మొదటి మేయర్ కఠారి అనురాధ దంపతుల హత్యకేసులో ఐదుగురిపై నేరం రుజువైందని చిత్తూరు న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. ప్రధాన నిందితుడు శ్రీరామచంద్రశేఖర్ అలియాస్ చింటూతో పాటు మరో నలుగురిపై నేరం రుజువైందని న్యాయమూర్తి శ్రీనివాసరావు వెల్లడించారు. మిగిలినవారిపై నేరం రుజువు కాకపోవడంతో వారిని నిర్దోషులుగా నిర్ధారించి విడుదల చేశారు.



కోర్టు గేటు వద్ద కక్షిదారుల తనిఖీ

కేసు వివరాలివీ

2015 నవంబరు 17వ తేదీన ఉదయం నగరపాలక సంస్థ కార్యాలయంలో అప్పటి మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త మోహన్‌లపై హత్యాయత్నం జరిగింది. ఈ సంఘటనలో అనురాధ అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన మోహన్ సాయంత్రం సీఎంసీ ఆస్పత్రిలో మృతి చెందారు. మోహన్ మేనల్లుడైన శ్రీరామ చంద్రశేఖర్ అలియాస్ చింటూతో పాటు వెంకటాచలపతి, జయప్రకాష్ రెడ్డి, మంజునాథ్, వెంకటేష్, మురుగా, యోగానంద్, పరంధామ, హరిదాస్, చంద్రశేఖర్ అలియాస్ మొగిలి, శశిధర్, ఎం.ఎస్. యోగానంద్, నగేష్ బాబు అలియాస్ ఆర్వీటీ బాబు, లోకేష్, రఘుపతి, నాగరాజు, వెంకట ఆనందకుమార్, కమలాకర్, రజినీకాంత్ అలియాస్ రజిని, నరేంద్ర, శ్రీనివాస ఆచారి, కాసరం రమేష్, టి.జి. సురేష్ అలియాస్ బుల్లెట్ సురేష్‌లపై చిత్తూరు వన్‌టౌన్ పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. వీరిలో ప్రధాన నిందితుడైన చింటూ నాల్గవ కోర్టులో 2015, నవంబరు 30వ తేదీన లొంగిపోయాడు. ఆయనకు ఇటీవల సుప్రీం కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.ఏ21గా వున్న శ్రీనివాస ఆచారి విచారణ సమయంలో మృతి చెందాడు. ఏ23గా వున్న శ్రీకాళహస్తివాసి కాసరం రమేష్ ఈ కేసు నుంచి గతంలోనే డిశ్చార్జ్ అయ్యాడు.మిగిలినవారు బెయిల్‌పై బయటకు రాగా జయప్రకాష్ రెడ్డి, మంజునాథ్ చిత్తూరు జైల్లోనే ఉన్నారు.



కోర్టు వద్ద కఠారి హేమలత

57మంది సాక్షుల విచారణ

ఈ కేసుకు సంబంధించి పోలీసులు 130మంది సాక్షులను ఛార్జిషీట్‌లో నమోదు చేయగా, 57మంది సాక్షులను కోర్టు విచారించింది. ఈ సాక్షుల విచారణ 2022 ఫిబ్రవరి 22వ తేదీ ప్రారంభమైంది. ఈ కేసు విచారణ మొదట నాల్గవ కోర్టులో జరగ్గా, తర్వాత 6వ అదనపు జిల్లా కోర్టులో పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు. అప్పటి నుంచి అక్కడే విచారణ జరుగుతూ వచ్చింది.

జైలుకు ఆ ఐదుగురి తరలింపు

శుక్రవారం ఉదయం 10.50 గంటలకు 6వ అదనపు జిల్లా కోర్టు ఇన్‌చార్జి, 9వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి శ్రీనివాసరావు తీర్పును ముద్దాయిలకు చదివి వినిపించారు. ఏ1 శ్రీరామచంద్రశేఖర్ అలియాస్ చింటూ, ఏ2 వెంకటాచలపతి, ఏ3 జయప్రకాష్ రెడ్డి, ఏ4 మంజునాథ్, ఏ5 వెంకటేష్ నేరం చేసినట్లు రుజువైందని, వీరిని వన్ టౌన్ పోలీసులు కస్టడీలోకి తీసుకోవాలని సీఐ మహేష్‌కు న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.వీరికి సంబంధించి ఈనెల 27వ తేదిన తుది తీర్పు వెల్లడిస్తామని తెలిపారు.మిగిలిన వారిపై నేరం రుజువు కానందున కేసు కొట్టి వేయబడిందని చెప్పారు. కానీ కోర్టుకు సమర్పించిన పూచీకత్తులు ఆరు నెలల వరకు కోర్టు ఆధీనంలోనే ఉంటాయని చెప్పారు.

కోర్టు వద్ద భారీ బందోబస్తు

పోలీసులు కోర్టు వద్ద శుక్రవారం భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. న్యాయమూర్తులు కోర్టులోకి వచ్చే గేటు వద్ద.. న్యాయవాదులు, కక్షిదారులు వెళ్ళే ప్రధాన గేటు వద్ద తనిఖీలు చేపట్టారు. వాహనాలను గేటు లోపలికి అనుమతించలేదు. కోర్టు లోపలికి వచ్చే ప్రతి ఒక్కరినీ, న్యాయవాదులను సైతం ఐడీ కార్డు పరిశీలించి, మెటల్ డిటెక్టర్‌తో పరీక్షించి లోనికి అనుమతించారు.కాగా కఠారి దంపతుల కోడలు,చుడా చైర్‌పర్సన్ హేమలత కోర్టుకు వచ్చారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ న్యాయస్థానం విచారణపైన తమకు పూర్తి నమ్మకం ఉందన్నారు. ఈ నెల 27వ తేదీన దోషులకు కచ్చితంగా తగిన శిక్ష పడుతుందన్న నమ్మకంతో వున్నామన్నారు..

పాఠశాలల్లో ప్రారంభమైన ఆధార్ శిబిరాలు

చిత్తూరు కలెక్టరేట్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఆధార్‌లో వివరాల మార్పు, నవీకరణ కోసం శుక్రవారం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక శిబిరాలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 30వ తేదీ వరకు 7 రోజుల పాటు ఈ శిబిరాలు జరగనున్నాయి. తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్ (ఎంబీయూ) పెండింగ్ వున్న వారికోసం ప్రత్యేకంగా వీటిని ఏర్పాటు చేశారు. చిత్తూరు జిల్లాలో 20,580 మంది ఆధార్ నవీకరించుకోవాల్సి వుంది. 5- 15 సంవత్సరాల్లోపు 17,555 మంది, 15సంవత్సరాలకు మించి 3025 మంది ఉన్నారు. ఈ పరిస్థితి దృష్ట్యా 487 పాఠశాలల్లో వీటి నిర్వహణ కోసం వసతి, ఇంటర్నెట్, కంప్యూటర్, విద్యుత్, ప్రింటర్ వంటి సదుపాయాలు విద్యాశాఖ ఏర్పాటు చేసింది.

పోటీ పరీక్షలకు అవసరం

ప్రభుత్వ పథకాలకు, జేఈఈ, నీట్ వంటి ప్రవేశ, పోటీ పరీక్షలకు హాజరయ్యేవారికి ఆధార్ నవీకరణ తప్పనిసరి. పిల్లలు పెరుగుతున్న కొద్దీ వారి వేలిముద్రలు, ఇతర బయోమెట్రిక్ లక్షణాలు మారే అవకాశం ఉన్నందున ఈ వివరాల కచ్చితత్వాన్ని, విశ్వసనీయతను కాపాడుకోవడానికి కేంద్రం తప్పనిసరి చేసింది. ఆధార్ కార్డు తీరుకున్న తర్వాత ఐదేళ్లు నిండిన పిల్లలు మొదటిసారి, 15 ఏళ్లు నిండిన పిల్లలు రెండోసారి బయోమెట్రిక్ అప్‌డేట్ చేసుకోవాలని జిల్లా, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయకర్త రవికుమార్ సూచించారు.

SRI VENKATESWARA UNIVERSITY :: TIRUPATI

e - Procurement short Tender Notice

Tender No. 30/UEO-HD/SVU/TPT/2025-26, Dt. 23-10-2025. For details log on to https://www.tender.apeprocurement.gov.in and Tender Schedule Download Ending and Bid submission closing Date: 18-06-2025 at 09.30 A.M & 10.30 A.M from Nit No.233 to 241.

Sd/- BHUPATHI NAIDU, Registrar
S.V. University, Tirupati


జస్టిస్ సునీల్ చౌదరి

రఘురామకృష్ణమరాజు

సావిత్ర ఠాకూర్

విజయభారతి సాయని

అరవింద్ సింగ్

జస్టిస్ రాజశేఖర్‌రెడ్డి


మనోజ్ శశిధర్

అశ్విని

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారిని శుక్రవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వారిలో.. ఏపీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సునీల్ చౌదరి, జస్టిస్ శ్యామ్ ప్రసాద్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణమరాజు, కేంద్ర మహిళా శిశు శాఖ మంత్రి సావిత్ర ఠాకూర్, కేంద్ర జల శక్తి డైరెక్టర్ హరి నారాయణన్,జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి సాయని,గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్ రామ్మోహన్,ఇండియన్ ఆయిల్ ఛైర్మన్ అరవింద్ సింగ్, సీబీఐ డైరెక్టర్ మనోజ్ శశిధర్, తెలంగాణ లోకాయుక్త జస్టిస్ రాజశేఖర్‌రెడ్డి, నటి అశ్విని ఉన్నారు.

శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటలు



తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. శుక్రవారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లో 31 కంపార్టుమెంట్లు, నారాయణగిరిలో తొమ్మిదిషెడ్లలో సర్వదర్శన భక్తులు, వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 6 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు.

బుధవారం హుండీ ఆదాయం: రూ.3.33 కోట్లు

గురువారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు : 60,896

తలనీలాలు సమర్పించినవారు: 23,077

ఎస్పీడీసీఎల్‌లో అక్రమాదాయం రూ. 50వేల కోట్లు

● తిరుపతి కేంద్రంగా భారీ అవినీతి ● ప్రజలు చైతన్యం కావాలి ● రౌండ్ టేబుల్ సమావేశంలో ఏబీ వెంకటేశ్వరరావు పిలుపు

తిరుపతి(విద్య/ఆటోనగర్), అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): 'తిరుపతి కేంద్రంగా ఏపీ ఎస్పీడీసీఎల్‌లో భారీ అవినీతి జరుగుతోంది. ఏటా ఇక్కడి అక్రమాదాయం రూ.50 వేల కోట్లు' అని ఇంటెలిజెన్స్ మాజీ డీజీ ఏబీ వెంకటేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. విద్యుత్ రంగంలో అవినీతిపై సెంటర్ ఫర్ లిబర్టీ ఆధ్వర్యంలో శుక్రవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. 'రాయలసీమలోని 11 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు రూ.1200 కోట్లతో అలైడ్ ఎక్విప్‌మెంట్ డబ్బు చెల్లించారు. ఎక్కడా ఒక మీటరు కూడా అమర్చలేదు. ఇతర రాష్ట్రాల్లో మీటరుకు రూ.6-7 వేలు చెల్లిస్తే, మన రాష్ట్రంలో రూ.33 వేల వంతున ఇచ్చారు. ఇక, ఆర్‌డీఎస్ఎస్ కింద 26 వేల ట్రాన్స్‌ఫార్మర్లు ఆర్డరు చేస్తే సరఫరా అయింది ఆరు వేలే. మిగిలిన 20 వేల ట్రాన్స్‌ఫార్మర్లు రెండున్నరేళ్లుగా షిరిడీసాయి ఎలక్ట్రికల్స్ గోడౌన్లలోనే ఉన్నట్టు రికార్డులు చూపిస్తున్నాయి. 2018 టీడీపీ ప్రభుత్వంలో విద్యుత్ పరికరాల కొనుగోలుకు జరిగిన టెండర్-65 ద్వారా 7 కంపెనీలు అర్హత సాధించాయి.వాటిలో తోషిబా,షిరిడీసాయి ప్రధానంగా ఉన్నాయి. 2023లో వైసీపీ ప్రభుత్వంలో టెండర్-34 ద్వారా 8 కంపెనీలు బిడ్లు వేస్తే కేవలం షిరిడీసాయి, తోషిబా మాత్రమే అర్హత సాధించడం గమనార్హం. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలోకూడా ఈరెండు కంపెనీలకే కాంట్రాక్టులు ఇస్తున్నారు. అందులోనూ షిరిడీసాయి కంపెనీకే 80-95 శాతం ఉంది. జగన్ ప్రభుత్వం ప్రారంభించిన ఈ దోపిడీని ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తోంది. విద్యుత్ మాఫియాను అడ్డుకునే శక్తి ఈ ప్రభుత్వానికి ఉందా లేదా? ఇలా రూ.వేల కోట్ల అవినీతితో బిల్లుల పేరిట ప్రజల నడ్డి విరుస్తున్నారు. ప్రజలు చైతన్యవంతులై ప్రశ్నించాలని, పోరాడాలి' అని ఏబీవీ పిలుపునిచ్చారు. అంతకుముందు సెంటర్ ఫర్ లిబర్టీ వ్యవస్థాపకుడు నలమోతు చక్రవర్తి ఇదే విషయాలను వాటికి సంబంధించిన రికార్డులను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. విద్యుత్ అవినీతికి వ్యతిరేకంగా ప్రజలు పోరాడేందుకు ఎలా ముందుకు వెళ్లాలో కార్యాచరణ రూపొందిస్తామన్నారు. విద్యుత్తు సంస్థల్లో అవినీతి నిగ్గు తేల్చాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎ.రామానాయుడు డిమాండు చేశారు. ఇది లిక్కర్ స్కాం కంటే పెద్దదని సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కందారపు మురళి పేర్కొన్నారు. ఈ అవినీతిపై ప్రజా క్షేత్రంలో చర్చ జరగాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపనేని హరికృష్ణ సూచించారు. అవినీతికి బలవుతున్నది దళితులు, బహుజనులేనని ఆర్పీఐ దక్షిణ భారతదేశ అధ్యక్షుడు పి.అంజయ్య పేర్కొన్నారు. చార్జీలపెంపు, అవినీతిపై అవగాహన పెరగాలని తిరుపతి ఛాంబర్ ఆఫ్ కామర్స్ నేత కె.మోహన్ కుమార్ రాజు అన్నారు. ఈ తరహా అవినీతిని అరికట్టడానికి ప్రజా ఉద్యమం రావాలని బహుజన సమాజ్‌వాది పార్టీ నేత పేరం సత్యం అభిప్రాయపడ్డారు. విద్యుత్ సంస్థల్లో అవినీతిపై లోతుగా విచారణ జరగాలని విశ్రాంత ఎస్ఈ దేవేంద్రరెడ్డి అన్నారు. పాలకుల వల్లే అవినీతి పెరుగుతోందని లోక్‌సత్తా పార్టీ నేత రామారావు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలతో పాటు లిబర్టీ ఆఫ్ ఇండియా ప్రతినిధులు అక్కినేని భవానీప్రసాద్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న ఏబీ వెంకటేశ్వరరావు, సెంటర్ ఫర్ లిబర్టీ ప్రతినిధులు, నేతలు


పట్టుబడిన నాగుపాము

అమ్మో.. 9 అడుగుల నాగుపాము

తిరుమల, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): అలిపిరి కాలిబాటలోని ఎన్ఎస్ టెంపుల్ వద్ద సుమారు తొమ్మిది అడుగుల పొడవైన నాగుపాము శుక్రవారం ఓ దుకాణంలోకి ప్రవేశించింది. దీనిని గుర్తించిన స్థానికులు వెంటనే పాములు పట్టే టీటీడీ కాంట్రాక్ట్ ఉద్యోగి భాస్కర్‌నాయుడికి సమాచారమిచ్చారు. ఆయన పామును పట్టుకుని అవ్వాచారి కోనలో విడిచిపెట్టారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో 24 మందికి జరిమానా

తిరుపతి(నేరవిభాగం), అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనాలు నడిపిన కేసులో 24 మందికి జరిమానా విధిస్తూ తిరుపతి మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి సంధ్యారాణి శుక్రవారం తీర్పు చెప్పారు. ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున మొత్తం 2.40 లక్షల రూపయాలను జరిమానాగా విధించారు.

చర్చంతా 'గ్రేటర్ తిరుపతి'పైనే

● సీఎం చంద్రబాబు గొప్ప ఆలోచనతో ప్రతిపాదన చేశారన్న ఆరణి ● ఏకగ్రీవంగా ఆమోదించిన కౌన్సిల్

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఎస్వీయూనివర్సిటీ సెనేట్ హాలులో శుక్రవారం తిరుపతి నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రధాన చర్చంతా గ్రేటర్ తిరుపతి పైనే జరిగింది. మొత్తం 108 అంశాలను కౌన్సిల్‌లో అజెండాగా ఉంచినట్టు మేయర్ శిరీష ప్రకటించారు. ఇందులో 100వ అంశంగా గ్రేటర్ తిరుపతి తీర్మానం ఉన్నట్టు తెలిపారు. గ్రేటర్ తిరుపతి తీర్మానాన్ని ఒకటిగా ప్రవేశపెట్టాలని కార్పొరేటర్లు పట్టుబట్టారు. కాగా, ప్రస్తుతం యథాతథంగా తిరుపతి ఉంటే ట్రాఫిక్ సమస్యలు విపరీతంగా ఉన్నాయని మేయర్ శిరీష అన్నారు. టీటీడీ సత్రాలు, బస్టాండు, రైల్వే స్టేషన్ అన్నీ ఒకే చోట ఉండటంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. రోడ్లు విస్తరించాలంటే కూడా ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో మెట్రో పాలిటన్ సిటీగా తిరుపతి మారితే అభివృద్ధి చెందడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు గొప్ప ఆలోచనతో గ్రేటర్ తిరుపతి ప్రతిపాదన చేశారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. గ్రేటర్ తిరుపతి ఏర్పాటులో భాగంగా సమీప నియోజకవర్గాలు, మండల, గ్రామ పంచాయతీలకు సంబంధించి కొన్ని రోజులు చర్చించి నిర్ణయం తీసుకుందామని కోరారు. తనతో పాటు గ్రేటర్ తిరుపతి ఏర్పాటు పట్ల ఎవరికీ అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. గ్రేటర్ తిరుపతిలో భాగంగా నగర విస్తరణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎంపీ గురుమూర్తి కోరారు. తిరుపతికి అధిక నిధులు రాబట్టేందుకు ప్రయత్నం జరగాలని ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం సూచించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రేటర్ తిరుపతి ఆలోచన చేయలేదని, ప్రస్తుతం ఈ దిశగా ఆలోచించిన సీఎం చంద్రబాబుకు కౌన్సిల్ పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ చెప్పారు. కాగా, గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనకు సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. మిగతా 107 ప్రతిపాదనలపై చర్చించకుండానే ఆమోదించారు. తుడా వీసీగా, జేసీగా అదనపు బాధ్యతలు స్వీకరించినందుకు కమిషనరు మౌర్యను కౌన్సిల్ అభినందించింది. సమావేశానికి ముందు కార్పొరేటర్ అన్నా సంధ్యా భర్త, కుమార్తె మృతి పట్ల కౌన్సిల్ సంతాపాన్ని వ్యక్తం చేసింది.


తిరుపతి కార్పొరేషన్ కౌన్సిల్ మీట్‌లో కార్పొరేటర్ గణేష్‌ను నెట్టివేసిన ఎస్‌కే బాబు అనుచరుడు

ఘటనపై కేసు నమోదు

తిరుపతి(నేరవిభాగం), అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): కౌన్సిల్ సమావేశంలో జరిగిన ఘటనపై కార్పొరేటర్ ఎస్‌కేబాబు అన్న కుమారుడు మహ్మద్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్వీయూ పోలీసు స్టేషన్ సీఐ రామయ్య శుక్రవారం తెలిపారు. మున్సిపల్ కార్యాలయ రెవెన్యూ అధికారి సేతుమాధవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

కౌన్సిల్ మీట్‌లో ఘర్షణ

గ్రేటర్ తిరుపతి తీర్మానంపై చర్చ సాగుతున్న సమయంలో ఇద్దరు కార్పొరేటర్ల మధ్య వాగ్వాదం జరిగింది. జనసేన కార్పొరేటర్ ఎస్‌కే బాబు చర్చలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్న సమయంలో.. వైసీపీ కార్పొరేటర్ గణేష్ జోక్యం చేసుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వం గ్రేటర్ తిరుపతి ప్రతిపాదన తీసుకురాలేదనీ, మంచి ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందని ఎస్‌కే బాబు స్పష్టంచేశారు. గ్రేటర్ తిరుపతి జరిగితే భూ వ్యాపారం చేద్దామనా అంటూ ఆయన్ను గణేష్ హేళనగా మాట్లాడారు. దీంతో ఎస్‌కే బాబు కోపోద్రిక్తులయ్యారు. ఇదే సమయంలో వైసీపీ కార్పొరేటర్ గణేష్ ఆవేశంగా మాట్లాడటంతో, ఎస్కే. బాబు సోదరుడి కుమారుడు రంగ ప్రవేశం చేసి గణేష్‌పై చేయి చేసుకున్నారు.కూటమి కార్పొరేటర్లు అతడిని దండించి వెలుపలకు పంపారు.తనకు న్యాయం చేయాలంటూ గణేష్ అక్కడే బైఠాయించారు. దీంతో ఎస్‌కే ఆయనకు క్షమాపణ చెప్పారు. ఈ విషయంలో క్రిమినల్ చర్యలకు తాను, తన అనుచరుడు సిద్ధమని చెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

'స్కిట్' తరగతులపై గందరగోళం

● కలికిరి కళాశాలకు విద్యార్థులను పంపాలంటూ జేఎన్‌టీయూ నిర్ణయం
● పిల్లల భవిష్యత్తుతో చెలగాటం తగదంటూ తల్లిదండ్రుల నిరసన


స్కిట్ కళాశాల వద్ద నిరసన తెలుపుతున్న తల్లిదండ్రులు

శ్రీకాళహస్తి, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలలో తరగతుల ఆరంభంపై మళ్లీ గందరగోళ పరిస్థితి నెలకొంది. అడ్మిషన్లు తక్కువగా ఉండటంతో తొలి ఏడాది విద్యార్థులకు కలికిరిలో తరగతులు నిర్వహిస్తామని జేఎన్‌టీయూ నిర్వాహకులు ప్రకటించడంపై వ్యతిరేకత వ్యక్తమైంది. శ్రీకాళహస్తిలో అడ్మిషన్ తీసుకున్న తమ పిల్లలను రెండు నెలలు ఆలస్యంగా ఇతర ప్రాంతానికి తరలించాలని సూచించడంపై తల్లిదండ్రులు మండిపడుతున్నారు. కళాశాల వద్ద శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ విద్యాసంవత్సరం స్కిట్ పునఃప్రారంభమయ్యాక 43 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందారు. కళాశాలను ముక్కంటి ఆలయం నుంచి జేఎన్‌టీయూకు అధికారికంగా లీజు ప్రాతిపదికన అప్పగింతకు జీవో మూడు రోజుల క్రితం వెలువడింది. తొలి ఏడాది విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటంతో కలికిరి కళాశాలలో తరగతులు నిర్వహించేలా చూస్తామని శుక్రవారం జేఎన్‌టీయూ ప్రతినిధి వెంకటేశ్వరరావు తల్లిదండ్రులకు చెప్పడంతో వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. కౌన్సెలింగ్ సమయంలో ఎన్నో కళాశాలల్లో అవకాశాలు ఉన్నప్పటికీ స్థానికంగా తమ పిల్లలను చదివించుకోవచ్చన్న ఉద్దేశంతో అడ్మిషన్లు పొందామన్నారు. ఇపుడు సమీపంలో ఎక్కడా అవకాశం లభించదని ఆవేదన వ్యక్తం చేశారు.హోంసిక్‌తో బాధపడే పిల్లలు కలికిరికి ఎలా వెళ్లగలరని ప్రశ్నించారు. రెండు నెలలు ఆలస్యం కావడంతో ఇప్పటికే తొలి ఏడాది విద్యలో వెనుకబడ్డారని వాపోయారు. శ్రీకాళహస్తిలోనే తరగతులు నిర్వహించేలా మంత్రి లోకేశ్, ఎమ్మెల్యే సుధీర్ చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

● శ్రీసిటీలో నిట్టన్ ఇండియా

అదనపు ఉత్పత్తి కేంద్రం ప్రారంభం


ఉత్పత్తులు ప్రారంభిస్తున్న నిట్టన్ కార్పొరేషన్ ప్రెసిడెంట్ లీ తైహ్వాన్

సత్యవేడు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): శ్రీసిటీలోని జపాన్‌కు చెందిన నిట్టన్ వాల్వ్ కంపెనీ లిమిటెడ్ అనుబంధ సంస్థ నిట్టన్ ఇండియా టెక్ (ఎన్ఐటీ) పరిశ్రమ అదనపు ఉత్పత్తి కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించింది. హ్యుందాయ్, హోండా, టయోటా, అశోక్ లేలాండ్, రాయల్ ఎన్‌ఫీల్డ్, యమహా, హెచ్ఎంఎస్ఐ వంటి ప్రముఖ ఆటోమొబైల్ సంస్థలకు ఇంజిన్ వాల్వ్‌లు సరఫరా చేస్తున్న నిట్టన్ ఇండియా ఈ అదనపు ప్లాంట్ నిర్మాణంతో వార్షిక ఉత్పత్తి సామర్థ్యం 12 మిలియన్ల నుంచి 24 మిలియన్లకు పెంచింది. ఈ సందర్భంగా నిట్టన్ ఇండియా టెక్ ఎండీ యంగ్ ఓకో మాట్లాడుతూ... 2018 అక్టోబరులో ప్రారంభమైన తమ ప్రయాణాన్ని, లక్ష్యాన్ని గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత విస్తరించే దిశగా ముందుకు సాగుతామన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన హ్యుందాయ్ మోటార్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ సుందర్ మాట్లాడుతూ... నిట్టన్ నాణ్యమైన ఉత్పత్తులు తమ సంస్థ విజయంలో కీలక భాగస్వామిగా మారాయన్నారు. శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ.. 2014లో శ్రీసిటీలో ప్రారంభమైన నిట్టన్ కంపెనీ నాణ్యతా ప్రమాణాలకు పెద్ద పీట వేస్తూ బలమైన ముద్రను చాటుకుందని తెలిపారు. నూతన ప్లాంట్ సుమారు 7 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేశారు. దీంతో సంస్థ పెట్టుబడి రూ.257 కోట్లకు.. ఉద్యోగుల సంఖ్య 270 నుంచి 370కు పెరిగింది. ఈ కార్యక్రమంలో నిట్టన్ సంస్థ ప్రతినిధులు టెరుఅకి అండో, యుమికి షిండో, చో సియంగ్ హ్వాన్, రోయూన్ హో తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి ధర్మకర్తలమండలిలో నలుగురు సభ్యుల ప్రమాణ స్వీకారం


ప్రమాణ స్వీకారం చేస్తున్న వాకిచర్ల గురప్పశెట్టి

శ్రీకాళహస్తి, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తలమండలి సభ్యుడిగా వాకిచర్ల గురప్పశెట్టి శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయంలోని గురుదక్షిణామూర్తి సన్నిధి వద్ద ఎమ్మెల్యే సుధీర్, ఈవో బాపిరెడ్డి సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ధర్మకర్తలమండలి సభ్యుడిగా గురప్పశెట్టి బాధ్యతలు చేపట్టడం ఇది రెండోసారి కావడం గమనార్హం. ఆయనతో పాటు గాదిపాకుల గోపి, లక్ష్మమ్మ, విశాలాక్షి కూడా సభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఆలయాధికారులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అటెండర్ సస్పెన్షన్

ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్‌పై విచారణకు ఆదేశం

రేణిగుంట అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): రేణిగుంట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇటీవల జరిగిన పరిణామాలపై రిజిస్ట్రేషన్ శాఖ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. రేణిగుంట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ అటెండర్ తిరుమలేశ్, ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్ ఆనంద్‌రెడ్డి మధ్య జరిగిన వివాదాల నేపథ్యంలో ఇద్దరూ పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు. అలాగే ఇటీవల డాక్యుమెంట్ రైటర్లు, అటెండర్ మధ్య వాగ్వాదం జరిగింది. విధుల్లో ఉండగా మీడియాతో మాట్లాడటం, సబ్‌రిజిస్ట్రార్‌పై అవినీతి ఆరోపణలు చేయడంపై అనంతపురం రిజిస్ట్రార్ నివేదిక మేరకు అటెండర్ తిరుమలేశ్‌ను సస్పెండ్ చేశారు. అక్రమ రిజిస్ట్రేషన్ల ఆరోపణల నేపథ్యంలో ఇన్‌చార్జి సబ్‌రిజిస్ట్రార్ ఆనంద్‌రెడ్డిపై విచారణకు ఆదేశించారు. ఈ మేరకు జిల్లా సబ్‌రిజిస్ట్రార్ రాంకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రేమించకుంటే కుటుంబాన్ని చంపేస్తా..

బాలికను వేధించిన కేసులో నిందితుడి అరెస్టు


పోలీసుల అదుపులో నిందితుడు

తిరుపతి(నేరవిభాగం), అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): 'నేను నిన్ను ప్రేమిస్తున్నాను...నువ్వు నన్ను ప్రేమించకుంటే మీ కుటుంబాన్ని చంపేస్తా' అని బాలికను వేధించిన యువకుడిని తిరుపతి రూరల్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. అదనపు ఎస్పీ రవిమనోహరాచారి వివరాల మేరకు.. చిత్తూరు జిల్లా చెన్నంపల్లి గ్రామానికి చెందిన కోలా దిలీప్‌కుమార్ తిరుపతిలోని ఒక అపార్టుమెంటులో కాపురముంటున్నాడు. అదే ప్రాంతానికి చెందిన బాలికను ఆరు నెలలుగా ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. వెంటపడి బెదిరిస్తున్నాడు. గురువారం రాత్రి బాలిక ఇంటి వద్దకు వెళ్లి ఆమె చేయి పట్టుకుని ప్రేమించకపోతే కుటుంబాన్ని చంపేస్తానని బెదిరించాడు. బాలిక కేకలు వేయడంతో తల్లి, అన్న వచ్చి అడ్డుకున్నారు. వారినీ బెదిరించాడు. చుట్టుపక్కల వారు అక్కడకు రావడంతో పారిపోయాడు. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోక్సో కేసు నమోదు చేసిన తిరుపతి రూరల్ పోలీసులు శుక్రవారం కోలా దిలీప్‌కుమార్‌ను ఆర్సీ పురం జంక్షన్ వద్ద అరెస్టు చేశారు.

44 మంది సచివాలయ ఉద్యోగులకు.. షోకాజ్ నోటీసులు

● పింఛన్ల పంపిణీలో ఆలస్యం చేసిన ఫలితం

తిరుపతి(కలెక్టరేట్), అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ సామాజిక భద్రతా పింఛన్లను ఆలస్యంగా పంపిణీ చేసిన 44 మంది గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. ప్రతినెలా ఒకటో తేదీ ఉదయం 7 గంటల నుంచి సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి పింఛన్ పంపిణీ చేయాల్సి ఉంది. అయితే పది గంటల్లోపు ఒకరికి కూడా ఇవ్వకపోవడంపై కలెక్టర్ వెంకటేశ్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ఆదేశాల మేరకు.. జిల్లాలోని శ్రీకాళహస్తి, గూడూరు, తిరుపతి, తడ, నాయుడుపేట, చిట్టమూరు, కోట, వాకాడు, బాలాయపల్లి, వెంకటగిరి, డక్కిలి, చంద్రగిరి, చిన్నగొట్టిగల్లు, వడమాలపేట, పాకాల, నాగలాపురం, సత్యవేడు, వరదయ్యపాళెం, బీఎన్‌కండ్రిగ, పుత్తూరు ప్రాంతాలకు చెందిన 44మంది సచివాలయ ఉద్యోగులకు మండలాధికారులు షోకాజు నోటీసులు జారీ చేశారు.

చిత్తూరుకు మారిన టెక్ట్స్‌బుక్స్ గోడౌన్

● ముగిసిన సెకండ్ సెమ్ పుస్తకాల పంపిణీ


ప్రభుత్వ గోదాముల్లో విద్యాశాఖ గోడౌన్

చిత్తూరు సెంట్రల్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి చిత్తూరు జిల్లా విద్యాశాఖకు సంబంధించి టెక్ట్స్‌బుక్స్ గోడౌన్ తిరుపతి నుంచి చిత్తూరుకు చేరింది. తిరుపతిలోని ప్రైవేటు గోడౌన్‌లో ఉండటం ద్వారా భారీగా అద్దె చెల్లించడం, వర్షాలు కురిసిన సమయంలో గోడౌన్ సమీపంలో నీటి నిల్వలతో ఇబ్బందికర పరిస్థితులు తలెత్తాయి. దీంతో కలెక్టర్ సుమిత్ కుమార్ జోక్యంతో తిరుపతిలోని గోడౌన్ చిత్తూరులోని ప్రభుత్వ గోదాముకు తరలింది. కాగా 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి సెకండ్ సెమిస్టర్ పాఠ్యపుస్తకాలు ఉమ్మడి జిల్లా పరిధిలోని అన్ని మండలాలకు గోదాము నిర్వహకులు సరఫరా చేశారు. ఇకపై చిత్తూరు జిల్లా కేంద్రంగానే టెక్ట్స్‌బుక్స్ గోదాము కొనసాగనుంది.

విద్యాప్రమాణాలు మెరుగుపర్చాలి


సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరమణ

చిత్తూరు సెంట్రల్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు మెరుగు పర్చాలని సమగ్రశిక్ష ఏపీసీ వెంకటరమణ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని టీచర్లకు రెండు రోజుల రీఫ్రెషర్ ట్రైనింగ్ తరగతులు శుక్రవారం చిత్తూరులో మొదలయ్యాయి. ఈ సంద ర్భంగా ఏపీసీ మాట్లాడుతూ ఉపాధ్యాయులు శిక్షణా తరగతుల ద్వారా విద్యా ప్రమాణాలు మెరుగుపర్చుకుని విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికి తీయాలన్నారు. ఈ విద్యా సంవత్సరంలో టీచ్ టూల్ ద్వారా విద్యార్థుల సామర్థ్యాలు తెలుసుకునే వీలుందని, దీనిపై టీచర్లు అవ గాహన పెంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో మాస్టర్ ట్రైనీలు, కోర్స్ ఇన్‌చార్జి గణపతి, ఏఎంవో సుభాషిణి, శిక్షణా విభాగం నిపుణులు పాల్గొన్నారు.

24వ రోజుకు చేరిన పీహెచ్‌సీ వైద్యుల సమ్మె



డీఎంహెచ్‌వో కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న పీహెచ్‌సీ వైద్యులు

చిత్తూరు రూరల్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రజల ఆరోగ్య రక్షకులపై ప్రభుత్వం కనికరం చూపాలని పీహెచ్‌సీ వైద్యులు కోరారు. పీహెచ్‌సీ వైద్యుల సమస్యలు పరిష్క రించాలని కోరుతూ స్థానిక డీఎంహెచ్‌వో కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న సమ్మె శుక్రవారానికి 24వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యుల సంఘం నాయకులు మాట్లాడుతూ 24 ఏళ్లుగా ప్రమోషన్లు ఇవ్వకపోవడం దారుణమన్నారు.

కృష్ణాపురం జలాశయం గేట్ల ఎత్తివేత


గేట్లను ఎత్తడంతో దిగువకుపోతున్న నీరు

వెదురుకుప్పం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): కార్వేటి నగరం మండలం కృష్ణాపురం రిజర్వాయర్ రెండు గేట్లను ఏఈఈ భాస్కరరాజీవ్, వెంకటేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల కురిసిన వర్షాలతో కృష్ణాపురం జలాశయంలోకి ఇన్‌ఫ్లో పెరిగింది. దీంతో గేట్లను ఎత్తారు. ఆ నీరు కుశస్థలీ నదీ ప్రవాహంలో తమిళనాడుకు పోతోంది.

రోడ్డు ప్రమాదంలో స్కూటరిస్టు మృతి


ఉదయ్‌కుమార్ (ఫైల్‌ఫొటో)

వెదురుకుప్పం, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో స్కూటరిస్టు మృతిచెందాడు. మృతుడి తండ్రి భాస్కర్ కథనం మేరకు.. తిరుపతి జిల్లా పుత్తూరు సమీపంలోని చిన్నరాజుకుప్పం ఏఏడబ్ల్యుకు చెందిన ఉదయ్‌కుమార్(31) గురువారం సాయంత్రం స్వగ్రామం నుంచి టీవీఎస్ ఎక్సెల్‌లో బయలుదేరి వెళ్లాడు. కార్వేటినగరం మండలం అమ్మపల్లి క్రాస్ రోడ్డు సమీపంలో రాత్రి సుమారు 11.15 గంటల సమయంలో వర్షానికి అదుపు తప్పి కిందపడ్డాడు. దీంతో అతడు మృతిచెందాడు. కార్వేటినగరం పోలీసులు అతడి మృతదేహాన్ని పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేశారు.

కొబ్బరిచెట్టుపై నుంచి జారిపడి ఒకరి మృతి


శంకరప్ప మృతదేహం

రామకుప్పం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఇంటికొచ్చిన బంధువుల కోసం కొబ్బరికాయ లు కోయడానికి వెళ్లి చెట్టు ఎక్కిన వ్యక్తి ప్రమాదవశాత్తు జారిపడి అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన శుక్రవారం రామకుప్పం మండలంలో జరిగింది. రామకుప్పం మండలం సింగసముద్రం పంచాయతీ చింతమానత్తం గ్రామానికి చెందిన శంకరప్ప(50) ఇంటికి శుక్రవారం బంధువులు వచ్చారు. సాయంత్రం ప్రాంతంలో బంధువుల కోసం తమ పొలంలోని కొబ్బరిచెట్టు ఎక్కాడు. ఈక్రమంలో శంకరప్ప ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారిపడి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతుడి శవాన్ని పోస్టుమార్టం కోసం తరలించి పోలీసులు కేసు నమోదు చేశారు.

గ్రూపు రాజకీయాలు చేస్తే పార్టీ సహించదు

● జన సైనికులకు మంత్రి నాదెండ్ల దిశానిర్దేశం


తిరుమలలో మంత్రికి స్వాగతం పలుకుతున్న సత్రేనాయక్

తిరుపతి అర్బన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): గ్రూపు రాజకీయాలు చేస్తే జనసేన పార్టీ సహించదని మంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు.తిరుపతిలోని పద్మావతి గెస్ట్‌హౌస్‌లో శుక్రవారం మధ్యాహ్నం ఉమ్మడి చిత్తూరు జిల్లా నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు.పార్టీలో అందరూ సమానమేనని, ఒకరిపై ఒకరు ఆరోపణలు, విమర్శలు చేసుకోవడం సరికాదని హితవు పలికారు.కష్టపడి పనిచేసే వారికి పార్టీ అండగా ఉంటుందన్నారు. అందుకు నిదర్శనం శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్‌గా నియమితులైన కొట్టె సాయి అని గుర్తు చేశారు. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. నవంబరు ఒకటో తేదీ నుంచి డోర్ టూ డోర్ క్యాంపెయిన్ నిర్వహించాలని ఆదేశించారు.

రేషన్ డిజిటల్ కార్డులతో అక్రమ రవాణాను అరికట్టాం

రేషన్ డిజిటల్ కార్డులతో సరుకుల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. పద్మావతి అతిథిగృహంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అక్రమాలకు పాల్పడుతున్న వారిని ఏరివేయడమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను ఎవరైనా కలిసి కష్టాలు చెప్పుకోవచ్చని పార్టీ శ్రీకాళహస్తి ఇన్‌చార్జి వినుత విషయమై మీడియా అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్ సాయిపై వచ్చిన ఆరోపణలలో వాస్తవం లేదని కొట్టిపారేశారు.అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వెళ్లారు.ఫీనిక్స్ గెస్ట్ హౌస్ వద్ద ఆయనకు టీటీడీ రిసెప్షన్ ఓఎస్డీ సత్రేనాయక్ స్వాగతం పలికి బస, దర్శన ఏర్పాట్లు చేశారు.

పనిచేస్తున్న చోటే నివాసముండాలి....లేకుంటే హెచ్ఆర్ఏ కట్

●విద్యుత్ శాఖ అధికారులకు సీజీఎం హెచ్చరిక


సమావేశంలో మాట్లాడుతున్న సీజీఎం సురేంద్రనాయుడు

చిత్తూరు రూరల్, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పనిచేస్తున్న చోటే నివాసం ఉండాలని లేనిపక్షంలో హెచ్ఆర్ఏ కట్‌చేస్తామని విద్యుత్ శాఖ సీజీఎం సురేంద్రనాయుడు హెచ్చరించారు. శుక్రవారం స్థానిక గిరింపేటలోని ఎస్ఈ కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో విద్యుత్ శాఖ సేవలపై 40 శాతం కంటే ఎక్కువ మంది విద్యుత్ వినియోగదారులు అసంతృప్తితో ఉన్నారన్నారు. నాణ్యమైన విద్యుత్ అందించి అసంతృప్తి శాతం తగ్గించాలన్నారు. సిబ్బంది స్థానికంగా ఉండకపోవడంతో సమస్యలు వస్తున్నాయని తెలియజేశారు. కనీసం లైన్‌మన్ కూడా మండల కేంద్రాల్లో నివాసం ఉండడం లేదని రాత్రిపూట సమస్య వస్తే ఎలా పరిష్కరించాలని ప్రశ్నించారు. వ్యవసాయ ట్రాన్స్ ఫార్మర్ పాడైతే 48 గంటల్లో బాగు చేయాలని సూచించారు. జిల్లాలోని 234 సబ్ స్టేషన్లను పక్కాగా నిర్వహించాలన్నారు. పట్టణ, నగర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలన్నారు. లోడ్ ఆధారంగా ఆయా ప్రాంతాల్లో ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు ఫోన్ చేస్తే అధికారులు, సిబ్బంది సమాచారం అందించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్, ఈఈలు మునిచంద్ర, సురేష్, డీఈలు ఆనంద్, ప్రసాద్, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

రైతుల శ్రమ గుర్తించి ధరలు నిర్ణయించండి

● డెయిరీ, పౌల్ట్రీ పరిశ్రమల యాజమాన్యాలకు కలెక్టర్ సూచన


పౌల్ట్రీ ప్రతినిధులు, రైతులతో సమీక్షిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు కలెక్టరేట్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): రైతుల శ్రమ గుర్తించి ధరలు నిర్ణయించాలని డెయిరీ, పౌల్ట్రీ పరిశ్రమల యాజమాన్యాలకు కలెక్టర్ సుమిత్‌కుమార్ సూచించారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్‌లోని మీటింగ్ హాలులో పౌల్ట్రీరంగ రైతులు, కంపెనీ ప్రతినిధులతో సమీక్షించారు. పౌల్ట్రీ రంగం ద్వారా బ్రాయిలర్ కోళ్లకు ఇచ్చే దాణా, మందులు, ఇతర సౌకర్యాలు ఏ మేర అందుతున్నాయో పశుసంవర్ధకశాఖ అధికారులు బృందాలుగా ఏర్పడి క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ప్రముఖ డెయిరీల రాకతో జిల్లాలోని డెయిరీ పరిశ్రమల మధ్య పోటీ మరింత పెరిగిందని చెప్పారు. తక్కువ ఉత్పత్తితో ప్రారంభించిన అమూల్ డెయిరీ నేడు 1.20 లక్షల లీటర్ల వరకు పాలసేకరణ చేస్తూ రైతులకు ప్రోత్సాహక ధర అందిస్తోందన్నారు. ఇతర డెయిరీలు కూడా రైతులకు మంచిధర అందించాలన్నారు. మామిడి రైతులకు అండగా నిలిచిన గుజ్జు పరిశ్రమకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు. ఈ సమావేశంలో పశుసంవర్ధకశాఖ అధికారులు అబ్దుల్ ఆసిఫ్, విజయ్‌మోహన్, చంద్రశేఖర్, జిల్లాలోని వివిధ పౌల్ట్రీ హేచరీస్ ప్రతినిధులు, యాదమరి, చిత్తూరు, పలమనేరు, బంగారుపాళ్యం, ఐరాల, పూతలపట్టు మండలాలకు సంబంధించిన పాడిరైతులు పాల్గొన్నారు.

డీపీవో సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలి

● ఎస్పీ తుషార్ డూడీ


సిబ్బందికి సలహాలు, సూచనలు ఇస్తున్న ఎస్పీ తుషార్ డూడీ

చిత్తూరు అర్బన్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): జిల్లా పోలీసు కార్యాలయంలో పనిచేసే సిబ్బంది విధులను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వహించాలని ఎస్పీ తుషార్ డూడీ ఆదేశించారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పలు సెక్షన్లను తనిఖీ చేశారు. కార్యాయలంలోని పరిపాలన విభాగంలోని ఎ, బి, పి సెక్షన్లు, డీపీవో స్టోర్, మెసేజ్ సిస్టం రూమ్, సర్వీసు బుక్‌రూమ్, రికార్డు రూమ్, కోర్టు మానిటరింగ్ వింగ్, సైబర్‌సెల్, ఐటీకోర్ టీమ్, ఎస్‌బీఎక్స్ ఆఫీసులను పరిశీలించారు. ఒక్కొక్క విభాగం పనితీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. సకాలంలో ఫైళ్లను పూర్తి చేయని వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రాజశేఖర్‌రాజు, ఏవో నాగ భూషణమ్మ పాల్గొన్నారు.

చెక్‌బౌన్స్ కేసులో వైసీపీ మండల కన్వీనర్ అరెస్టు

పెద్దపంజాణి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): చెక్‌బౌన్స్ కేసులో పెద్దపంజాణి వైసీపీ మండల కన్వీనర్ బాగారెడ్డిని కోర్టు ఆదేశానుసారం శుక్రవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ మారప్ప తెలిపారు. మండలంలోని ఆనందరెడ్డి అనే వ్యక్తి వద్ద తీసుకున్న అప్పు చెల్లించక పోవడంతో అతడు కోర్టును ఆశ్రయించాడు. కోర్టు సూచన మేరకు బాగారెడ్డిని కోర్టులో హాజరు పరిచామని పేర్కొన్నారు.

వక్ఫ్‌బోర్డు రికార్డుల కంప్యూటరీకరణపై నేడు ఓరియంటేషన్

చిత్తూరు కలెక్టరేట్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ వక్ఫ్‌బోర్డు రికార్డుల కంప్యూటరీకరణపై ఓరియంటేషన్ కార్యక్రమం శనివారం ఉదయం కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

డీఎస్సీతో వి.కోటకు తీరిన ఉపాధ్యాయుల కొరత

● కొత్తగా 161 మంది టీచర్ల చేరిక


కొత్త ఉపాధ్యాయులకు సూచనలిస్తున్న ఎంఈవో చంద్రశేఖర్

వి.కోట, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీతో వి.కోట మండలానికి ఉపాధ్యాయుల కొరత ఎట్టకేలకు తీరింది. కొత్తగా ఎంపికైన వారిలో మండలానికి 161 మంది ఉపాధ్యాయులను విద్యాశాఖ కేటాయించింది. దీంతో వీరు విధుల్లోకి చేరడంతో ఉపాధ్యాయులే లేని పాఠశాలలకు టీచర్లను కేటాయించారు. రాయలసీమలోనే అత్యధిక పాఠశాలలున్న వి.కోటలో డీఎస్సీకి ముందు మొత్తం 248 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండేవి. కొత్తగా టీచర్ల రాకతో 118 పోస్టులు భర్తీ అయ్యాయి. ఇంకా 71 పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. తాజాగా ఉపాధ్యాయుల రాకతో ప్రభుత్వ బడుల్లో విద్యా ప్రమాణాలు మెరుగై పిల్లల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖర్జూరాల తనిఖీ

● పంపిణీ చేసిన కాంట్రాక్టరుకు హెచ్చరిక

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

రామకుప్పం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాలకు పాడైపోయిన ఖర్జూరాల పంపిణీపై శుక్రవారం సీడీపీవో కల్పన పరిశీలించి సరఫరా చేసే కాంట్రాక్టరును హెచ్చరించారు. గురువారం 'అంగన్‌వాడీల్లో పాడైపోయిన ఖర్జూరాల పంపిణీ' శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన వార్తకు స్పందించిన ఆమె పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో పంపిణీ చేస్తున్న ఖర్జూరాలను పరిశీలించారు. నాసిరకంగా ఉన్నట్లు గుర్తించారు. ఖర్జూరాల పంపిణీకి ముందు కాంట్రాక్టర్ చూపిన సాంపిల్స్ నాణ్యతగానే ఉన్నాయన్నారు. సరఫరా చేసిన అన్ని ఖర్జూరాలు అలాగే ఉన్నాయని తెలిపారు. కాంట్రాక్టరును పిలిపించి నాణ్యమైన సరుకులు పంపిణీ చేయాలని, నాణ్యత లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వేదాంతపురంలో విషాదం..!

ఈతకు వెళ్లిన ముగ్గురు బాలుర గల్లంతు..ఓ బాలుడి మృతి



ప్రమాదం జరిగిన ఇసుక దిబ్బ - సంఘటనా స్థలం వద్ద ఎమ్మెల్యే నాని తదితరులు


బాలు మృతదేహం

తిరుపతిరూరల్/వెదురుకుప్పం, అక్టోబరు24(ఆంధ్రజ్యోతి): తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం పంచాయతీ అగ్రహారంలో శుక్రవారం సాయంత్రం విషాదం చోటుచేసుకుంది.స్వర్ణముఖి నది వంకలో సరదాగా ఈతకు వెళ్లిన ఏడుగురు విద్యార్థుల్లో ముగ్గురు నీటిప్రవాహంలో గల్లంతవ్వగా..ఓ బాలుడు మృతి చెందాడు.ముగ్గురు ప్రాణాలతో బయటపడ్డారు.శుక్రవారం సాయంత్రం 4.30గంటలకు నదిలోని ఇసుక దిబ్బలపై ఆడుతూ స్నానం చేస్తున్న సమయంలో అకస్మాతుగా పెరిగిన నీటిప్రవాహానికి ప్రకాశ్(17), మునిచంద్ర అలియాస్ చిన్న(15), తేజు(19), బాలు(16) కొట్టుకుపోయారు.కృష్ణ, విష్ణు, మునికృష్ణ ప్రాణాలతో బయటపడ్డారు.వీరిలో ఒకరు నదిమధ్యలో చెట్టు పట్టుకుని వేలాడుతుండగా..అటువైపు వచ్చిన ఓ యువకుడు ఒడ్డుకు చేర్చాడు. మిగిలిన ఇద్దరు ఇసుకదిబ్బపై నిలబడి ఉన్నారని తెలిసింది.గాలింపు బృందాలు నదిలోకి దిగి చర్యలు చేపట్టగా బాలు మృతదేహం బయటపడింది.ఓపక్క చీకటిపడుతుండడం.. మరోపక్క వర్షం కురుస్తుండడంతో గాలింపుబృందాలు నదిలోంచి వెనక్కివచ్చాయి. మరోపక్క పోలీసులు డ్రోన్ ద్వారా పర్యవేక్షించారు. వీరిలో ఇద్దరు ఎమ్మార్‌పల్లె జడ్పీ హైస్కూల్‌లో పదవతరగతి చదువుతుండగా.. మరో ఇద్దరు ఇంటర్మీడియట్ చదువుతున్నారని సమాచారం.

తమ్ముడిని కాపాడబోయి అన్నగల్లంతు

వెదురుకుప్పం మండలం సంతబైలు గ్రామానికి చెందిన నలిపిరెడ్డి మునస్వామి రెడ్డి, మంజుల దంపతులకు తేజ అలియాస్ తేజు(19), బాలు(16)అనే కుమారులున్నారు.ఈ కుటుంబం 15 ఏళ్ల క్రితమే వేదాంతపురం పంచాయతీ అగ్రహారం చేరింది.బాలు పుట్టినరోజు కావడంతో శుక్రవారం పాఠశాలకు సెలవుపెట్టి స్నేహితులతో కలసి సరదాగా నదిలోకి ఈతకు వెళ్లారని తెలిసింది. పెద్దకుమారుడు తేజు సాయంత్రం వంక సమీపంలో జీవాలను తోలుకొచ్చి మేపుతూ స్థానికులతో కూడా మాట్లాడారని చెబుతున్నారు. నదిలో పెద్దగా కేకలు వినబడడంతో అటువైపుగా వెళ్లి తమ్ముడిని రక్షించబోయి ప్రాణాలు కోల్పోయారంటున్నారు.చిన్నకుమారుడు మృతిచెందగా..పెద్దకుమారుడు గల్లంతవ్వడంతో మంజుల దంపతులు భోరున విలపించారు. నదిలో బాలురు గల్లంతయారన్న సమాచారంతో ఎమ్మెల్యే పులివర్తి నాని వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆర్డీవో రామ్మోహన్, ఏఎస్పీ రవిమనోహరాచారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.

తాడేపల్లి ప్యాలెస్‌లోనే కల్తీ మద్యం ఫార్ములా

ఎమ్మెల్యే అమరనాథరెడ్డి



పలమనేరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఎవరో తప్పు చేస్తే దాన్ని ప్రభుత్వానికి, పార్టీకి అంటగట్టేలా వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన పలమనేరులో మీడియాతో మాట్లాడుతూ తమ అవినీతి అక్రమాలను ఎదుటి వారిపై నెట్టడంలో జగన్ అండ్‌కో పీహెచ్‌డీ చేశారన్నారు. గత ఐదేళ్ల లిక్కర్ మాఫియాను నడిపి వేలకోట్లు దోచుకొన్న విషయం నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి జగన్ కుట్రలు ప్లాన్ చేశారన్నారు. అందులో భాగంగానే ములకలచెరువు, ఇబ్రహీంపట్నం నకిలీ మద్యం అంశాన్ని కూటమి ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీయాలని ఉద్దేశంతోనే కుట్రపూరితంగా కల్తీ మద్యం ఫార్ములాను తాడేపల్లి ప్యాలెస్‌లో తయారు చేశారని తెలిపారు. జనార్దన్‌రావు, జోగి రమేష్ చిన్ననాటి స్నేహితులు కావడంతో నకిలీ మద్యానికి పక్కా ప్రణాళిక రచించారన్నారు. దీంతో జోగి రమేష్ అనుచరుడు సురేష్ ములకలచెరువు కల్తీమద్యం తయారీ కేంద్రం ఆచూకీ అధికారులకు తెలియజేసి వారి కుట్రను కూటమి ప్రభుత్వానికి ఆపాదించేందుకు ప్రయత్నించారని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీసులు తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకున్నారన్నారు. ఇప్పటికే పలువురిని అరెస్టుచేయడంతో పాటు చట్టవిరుద్ధ చర్యలపై ప్రభుత్వం కఠిన వైఖరిని అవలంబిస్తోందన్నారు. దీనికి తోడు కల్తీమద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న జయచంద్రారెడ్డి, కట్టా సురేంద్ర నాయుడులను వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేసి తగిన విచారణ చేపట్టాలని ఆదేశించాన్నారు. ఇది తమ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో ఆయనతో పాటు పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

రూ.50 లక్షలతో బోయకొండలో గోబర్ గ్యాస్ ప్లాంటు


బోయకొండ గంగమ్మ ఆలయ గోశాలను పరిశీలిస్తున్న డీపీవో సుధాకర్, అధికారులు

చౌడేపల్లె, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండలో రూ.50 లక్షల నిధులతో గోబర్ గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు డీపీవో సుధాకర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన బోయకొండ గంగమ్మ గోశాల వద్ద ప్లాంట్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ్ ఆంధ్ర గ్రీన్ ఎనర్జీలో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో బోయకొండ గోశాల గోబర్‌గ్యాస్ ప్లాంట్ ఎంపికైందన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రూ.50 లక్షల నిధులు మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో సుధాకర్, డీపీఆర్సీ కోర్డినేటర్ హరిప్రసాద్, ఎంపీడీవో లీలామాధవి, ఈవోఆర్డీ కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

పంటలపై ఆగని ఏనుగుల దాడులు


మామిడితోటలో ఏనుగుల పాదముద్రలు

కల్లూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): పులిచెర్ల మండలంలో పంటలపై ఏనుగుల గుంపు దాడులు ఆగడంలేదు. తూర్పు విభాగం అటవీ ప్రాంతంలోని సూరప్పచెరువు నుంచి గురువారం రాత్రి బయలుదేరిన ఆరు ఏనుగుల గుంపు పొలం వద్దకు చేరుకున్నాయి. గ్రామంలోని చంద్ర, అమర్‌కు చెందిన మామిడి, పశుగ్రాసంను ఏనుగుల గుంపు ధ్వంసం చేశాయి. అక్కడి నుంచి హంద్రీ-నీవా కాలువ మార్గంలో కల్లూరు-పులిచెర్ల రోడ్డును దాటుకొని రైతు మోహన్‌నాయుడుకు చెందిన పశుగ్రాసాన్ని తినేశాయి. దశరథనాయుడుకు చెందిన మామిడిచెట్ల కొమ్మలను విరిచేసిన ఏనుగుల గుంపు కుమ్మరిపల్లి వద్దకు చేరుకున్నాయి. రైతులు గోవిందయ్య, నారాయణకు చెందిన పశుగ్రాసాన్ని తినేసిన ఏనుగులు అడవిలోకిచేరుకున్నాయి.శుక్రవారం పగలంతా సూరప్పచెరువు సమీపంలో ఏనుగులగుంపు తిష్ట వేసినట్లు ప్రజలు తెలిపారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లి - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

PASSPORT LOST
I, Narapureddy Chandraobula Reddy, S/o Chinna Subba Reddy Narapu Reddy and Ramulamma Narapu Reddy, R/at D.No. 8-74, TUDA VC Bungalow, Royal Nagar, Beside GSLR, Telugu Ganga Water Tank, Tirupati, AP-517501, have lost my Passport bearing No. F5927850 while shifting my house. If found, kindly contact me at 9849905865.
AJT - 1752

JOB OPENING
Post :- Supervisor, Company Name :- LBI BRICKS, Language Must :- Hindi, Telugu & Tamil, Qualification :- Any Degree, Experience :- 3+ Years, Location :- Chittoor, Contact :- 9701150505
AJT - 4697

REALESTATE
PLOTS | FLATS - APARTMENTS | HOUSES | VILLAS FOR SALE: LUCKY VENTURES- India's No.1 Real Estate Company! Cont. : 91145 61456.
AJT - 1751

WANTED
Wanted Teachers for Lower section All subjects.good communication skills. Experience 5 yrs. Contact : 99660 52499 / 88012 77691.
AJT - 1750

WANTED
తిరుపతి , చెర్లోపల్లి, రేణిగుంటలో సెక్యూరిటీ గార్డ్స్ & హౌస్ కీపింగ్ లేడీస్ నార్త్ ఇండియన్స్ వర్కర్స్ కావలెను. సంప్ర.: 9492741481, 96426 21438
AJT - 1730

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.
AJA- 246967

CHANGE OF NAME
I RALAPALLI SURESH BABU(old Name) S/o RALAPALLI VENUGOPAL NAIDU, R/o 1-3, D Maredu Palle, Brahmanapalle,Thavanampalle, Chittoor Dt Ap. I Have Changed My Sur Name As RALLAPALLI SURESH BABU (New name)
AJC-000

CHANGE OF NAME
I KANGIAL SIVARAMAN NAIR ARUN MOHAN NAIR (old Name) S/o KANGIAL SIVARAMAN NAIR MOHAN NAIR, R/o 17/549, Rajeswari Nagar, Old Check Post, Renigunta, Tirupati Dt Ap. I Have Changed My Sur Name As KANGIAL SARASWATHI ARUN MOHAN NAIR (New name)
AJC-000

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

శుభ్రపడుతున్న మురుగు కాలువలు


మురుగు కాలువల్లో పూడిక తీస్తున్న పారిశుధ్య సిబ్బంది

కుప్పం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): కుప్పం మున్సిపాలిటీ పరిధిలో మురుగు కాలువలు శుభ్రపడుతున్నాయి. సుమారు వారం పదిరోజులుగా ప్రధాన మురుగు కాలువల పూడికతీత పనులను మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు దగ్గరుండి చేయించారు. ప్రస్తుతం చిన్నచిన్న మురుగు కాలువల పూడికతీత పనులు జోరుగా సాగుతున్నాయి. వానలు కురుస్తున్న నేపథ్యంలో మురుగునీరు నిలిచి దోమలు వృద్ధి చెందకుండా మురుగు కాలువలను యుద్ధప్రాతిపదికన శుభ్రం చేయిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు.

శివపార్వతుల కల్యాణ మండపానికి విరాళాలు


విరాళాలు అందజేస్తున్న దాతలు

సోమల, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): సోమల పట్టణంలో కొలువుదీరిన స్వయంభేశ్వరస్వామి ఆలయం ఆవరణలో శివపార్వతుల కల్యాణ మండప నిర్మాణానికి పలువురు దాతలు విరాళాలు అందజేసినట్లు ధర్మకర్త బీవీ. సోమశేఖర్ తెలిపారు. సోమల శెట్టి వారి వీధికి చెందిన విజయలక్ష్మీ రూ.15,016, చెన్నరాయప్ప రూ10,116, మల్లికార్జున రూ.10,116, సావిత్రి రూ.5,116 అందజేశారు. ఈనెల 30వ తేదీన కల్యాణ మండపాన్ని ప్రారంభిస్తున్నట్లు ధర్మకర్త తెలిపారు.

వర్మీకంపోస్టుతో పంచాయతీలకు ఆదాయం


కందూరులో వర్మీకంపోస్టు తయారీ కేంద్రాన్ని సందర్శించిన అధికారులు

సోమల, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): పంచాయతీలకు ఆదాయ వనరులను సమకూర్చే వర్మీకంపోస్టు యార్డును నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా స్వచ్ఛ్ భారత్ వనరుల కేంద్రం రీసోర్స్‌పర్సన్ ఎం.హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కందూరు, సోమల చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. అక్కడి క్లాప్‌మిత్ర, షెడ్ మిత్రలకు పలు సూచనలు చేశారు. వర్మీకంపోస్టు తయారీతో రైతులకు అమ్మకాలు జరిపి పొలాల్లో భూసారం పెంచడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో లక్ష్మీదేవి, కార్యదర్శి జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా రాహుకాల పూజలు


ప్రత్యేకాలంకరణలో బోయకొండ గంగమ్మ

చౌడేపల్లె, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయంలో శుక్రవారం శాస్త్రోక్తంగా రాహుకాల పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రీతి కరమైన రాహుకాలంలో పసుపు, కుంకుమ, గంధం, పంచామృతాలతో అభిషేకాలు చేశారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు రాహుకాల పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

వైష్ణవిదేవికి ప్రత్యేక పూజలు

చౌడేపల్లె, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): పుదిపట్లలో వెలసిన వైష్ణవిదేవికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే అమ్మవారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు వినోద్‌కుమార్‌రెడ్డి, శ్రావణి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

బాస్ భవన్ కార్యాలయం ప్రారంభం


బాస్ భవన్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

పలమనేరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : పలమనేరులో శుక్రవారం బాస్ భవన్‌ను ఎమ్మెల్యే అమరనాథరెడ్డి ప్రారంభించారు. పలమనేరులోని గంగమ్మ గుడి కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన బలిజ అభ్యుదయ సేవాసంఘం (బాస్) కార్యాలయ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో బాస్ సంఘ నాయకులు సుధాకర్, రూపేష్, కిరణ్, అరుణ్, జనార్దన్, నరసింహులు, పీజేసీ బాబు, రమేష్, కోటీశ్వర్లుతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాలో జాగ్రత్తలు పాటించాలి

పుంగనూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): పుంగనూరు మండలం అడవినాథునికుంట మోడల్ స్కూల్, హాస్టళ్లను శుక్రవారం మండల ప్రత్యేకాధికారి, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ తనిఖీ చేశారు. పరిశుభ్రత, భోజన వసతిపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రాగానిపల్లెలో ఓవర్‌హెడ్ ట్యాంక్ పరిశీలించి పంచాయతీలో పారిశుధ్యం, తాగునీటి సరఫరాలో జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు. ఎంపీడీవో అప్పాజీ, ఎంఈవో నటరాజరెడ్డి పాల్గొన్నారు.



పలమనేరు
కుప్పం/పుంగనూరు

ఘనంగా గంగమ్మ ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకారం


గంగమ్మ గుడి పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

పలమనేరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : పలమనేరులోని తిరుపతి గంగమ్మ ఆలయ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి హాజరయ్యారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే సమక్షంలో పాలకవర్గ చైర్మన్, సభ్యులచే ఈవో కమలాకర్ అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా శ్రీధర్‌నాయుడు, వైస్ చైర్మన్‌గా శ్యామల, కార్యవర్గ సభ్యులుగా విజయశేఖర్ నాయకర్, ఐశ్వర్య, రోహిణి, నాగరాణి, ఈశ్వరప్రసాద్, పసుపులేటి రాజేష్, ఆనందతీర్థరావు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అన్నదానం చేశారు. మున్సిపల్ కమిషనర్ ఎస్.వి.రమణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాజన్న, కూటమి నాయకులు ఆర్వీ బాలాజీ, కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యంగౌడు, చిన్ని, లోకేష్, మురళి, ఆదెప్ప, కిరణ్, పసుపులేటి దిలీప్‌కుమార్, అరుణ్, హరీష్, నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నగిరేపల్లె-చెన్నారెడ్డిపల్లె రోడ్డు గుంతలమయం


దెబ్బతిన్న నగిరేపల్లె రోడ్డు

పెద్దపంజాణి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నగిరేపల్లె- చెన్నారెడ్డిపల్లె రోడ్డు పూర్తిగా దెబ్బతింది. గుంతలమయం కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ మార్గంలో వెళ్లే పాఠశాల బస్సులు సమయానికి చేరుకోలేకపోతున్నాయి. ఈ ప్రాంత ప్రజలు రాయలపేట, పుంగనూరు, మండల కేంద్రానికి రావడానికి ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు మరింత ఎక్కువైతే ఈ మార్గంలో రాకపోకలు స్తంభించనున్నాయి. అధికారులు స్పందించి వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

28న శాంతిపురం మండల సమావేశం

రామకుప్పం/శాంతిపురం, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): శాంతిపురం మండల సర్వసభ్య సమావేశం ఈనెల 28న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

ఉపాధి కూలీలు తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకోవాలి


కూలీలకు సూచనలిస్తున్న ఎంపీడీవో కుమార్

రామకుప్పం/శాంతిపురం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో పనిచేస్తున్న కూలీలంతా తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకోవాలని శాంతిపురం ఎంపీడీవో కుమార్ కోరారు. శుక్రవారం మండల పరిధి బీఎంగొల్లపల్లెలో పర్యటించిన ఆయన కూలీలకు ఈకేవైసీ పై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది శంకరప్ప, బాలకృష్ణ పాల్గొన్నారు.

వైసీపీ పంచాయతీ కమిటీ ఎన్నిక

రామకుప్పం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): రామకుప్పం మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో శుక్రవారం వైసీపీ పంచాయతీ కమిటీల ఎన్నికలు జరిగాయి. రాజుపేట పంచాయతీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నారాయణస్వామి, రామచంద్ర, చెల్దిగానిపల్లె పంచాయతీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా రాజారెడ్డి, నారాయణప్ప, కొంగనపల్లె పంచాయతీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా అరవింద్‌కుమార్, గోవర్దన్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైసీపీ మండల కన్వీనర్ విజలాపురం బాబు, జడ్పీటీసీ నితిన్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ సుబ్రహ్మణ్యం, నేతలు బర్కతుల్లా, సుగుణప్ప, రాజేంద్రప్రసాద్, యశ్వంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విడవని వర్షాలు

- పూర్తిగా నిండి మొరవబోతున్న చెరువులు
- తెగిపోయిన కల్వర్టులు
- ఉధృతిగా జీడీరేవుల వంక
- పలు పంచాయతీలకు రాకపోకలు బంద్


పలమనేరుకు ఆనుకొని నిండుకుండలా ఉన్న పెద్దచెరువు


చెన్నపట్నం మొరవ దాటుతున్న రైతులు


జీడీరేవుల వంక ఉధృతి

సోమల, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): సోమల మండలం పుంగనూరు - తిరుపతి ప్రధాన మార్గంలోని చెన్నపట్నం చెరువు భారీ వర్షాలకు పరవళ్లు తొక్కుతోంది. ప్రధాన రహదారి పక్కనే ఉండటంతో నిత్యం పర్యాటకులతో కళకళలాడుతోంది. సెప్టెంబరు 22న కలెక్టర్ సుమిత్ కుమార్ చెన్నపట్నాన్ని సందర్శించారు. చెన్నపట్నం చెరువు మొరవ పోవడంతో ఆ నీరు సోమల-పెద్దఉప్పరపల్లె మార్గంలోని జీడిరేవుల వంక వైపు మళ్లడంతో అక్కడి తాత్కాలిక వంతెన కొట్టుకుపోయింది. శుక్రవారం జీడిరేవుల వంక ఉధృతి ప్రవాహంతో వాహనాల రాకపోకలు ఆగాయి. దీంతో 7 పంచాయతీలకు రాకపోకలు స్తంభించాయి. పలు చోట్ల చెరువుల్లోకి నీరు చేరి జలకళ సంతరించుకుంది. చెన్నపట్నం చెరువు, జీడీరేవుల వంక వద్ద ఉధృతి పెరగడంతో సోమల ఎస్ఐ శివశంకర తమ సిబ్బందిచే పర్యవేక్షిస్తున్నారు. సందర్శకులకు సూచనలు చేస్తున్నారు. ప్రమాదమని తెలిసీ మొరవపై పలువురు నడక సాగిస్తున్నారు.

కలుజు పారుతున్న పెద్దచెరువు

పలమనేరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): పలమనేరుకు ఆనుకొనే ఉన్న పెద్ద చెరువు దశాబ్దం తర్వాత గురువారం రాత్రి నుంచి కలుజు పారుతోంది. గత 10 రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో పలమనేరుకు ఆనుకొనే ఈశాన్యం వైపు ఉన్న ఎద్దుల చెరువు నిండి కలుజు పారడంతో పలమనేరుకు ఆనుకొనే పడమరవైపు ఉన్న పెద్దచెరువు సైతం నిండి కలుజు పారుతోంది. ఈ పెద్ద చెరువు నిండటంతో పలమనేరులోనూ ఇక రెండేళ్లపాటు నీటి సమస్య లేనట్లే. గత కొన్నేళ్లుగా మున్సిపాలిటీ ఏటా తాగునీటి కోసం ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్, మే నెలల్లో లక్షలాది రూపాయలు వెచ్చించి ట్రాక్టర్ల సాయంతో తాగునీటిని తరలించి ప్రజలకు సరఫరా చేస్తున్నారు. దీంతో ఇక రెండేళ్లపాటు ప్రజలకు నీటి సమస్య ఉండదని అధికారులు భావిస్తున్నారు.

ఊపందుకున్న రాయలచెరువు మొరవ


రోడ్డుపై ప్రవహిస్తున్న మొరవనీరు

పెద్దపంజాణి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అతి పెద్దచెరువుల్లో ఒకటైన రాయలచెరువు మొరవ ఊపందుకుంది. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు మండలంలోని చిన్ననీటి చెరువులకు అన్నింటికి నీరు చేరుతోంది. కొన్ని మొరవలు పోతున్నాయి. మరికొన్నింటిలోకి నీరు చేరుతోంది. అయితే రాయలచెరువు మొరవ పారుతూ రాయలపేట-పుంగనూరు రోడ్డుపై నీరు ప్రవహిస్తోంది. నేలపల్లె, కొళత్తూరు, నగిరేపల్లె, గల్లావారిపల్లె, పాలేపల్లె, దిన్నెపల్లెల్లోని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఐటీ రంగాన్ని సమాధి చేసిన ఘనత జగన్‌దే: గౌనివారి

రామకుప్పం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): సీఎంగా జగన్ తన విధానాలతో రాష్ట్రంలో ఐటీ రంగాన్ని సమాధి చేశారని, ఇప్పుడు గూగుల్ క్లౌడ్ సంస్థను విశాఖకు తానే తీసుకొచ్చానని అబద్ధాలు చెబుతున్నారని మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌనివారి శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. జగన్ చెప్పే అబద్ధాలను రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన పేర్కొన్నారు. 2014 లోనే విశాఖను డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు చేశారని.. 2019లో విశాఖలో 500 మెగావాట్ల డేటాసెంటర్ ఏర్పాటుకు ఆదాని గ్రూపు టీడీపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. అప్పట్లోనే సీఎంగా చంద్రబాబు, ఐటీ మంత్రిగా లోకేశ్ కృషి చేశారన్నారు. తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ విధానాలతో రాష్ట్రానికి ఐటీ సంస్థలు రావడానికి జంకాయని, ఉన్న పరిశ్రమలు, ప్రాజెక్టుల నిర్మాణాలను మధ్యలోనే వదిలేసి వెళ్లిపోయాయని తెలిపారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలు, అపారమైన వనరులకు ఆకర్షితులై రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీలు ముందుకు వస్తున్నాయన్నారు. మంత్రి లోకేశ్ కృషి ఫలితంగా విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుకు గూగుల్‌క్లౌడ్ ముందుకు వచ్చారని, దానిని అడ్డుకునేందుకు వైసీపీ కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు.

గ్రామాల్లో ఉచిత రక్తపరీక్ష శిబిరాలు


పల్లికుప్పంలో రక్తపరీక్ష శిబిరాన్ని ప్రారంభిస్తున్న రెస్కో వైస్‌చైర్మన్ విశ్వనాథ్

రామకుప్పం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): రామకుప్పం మండలంలో శుక్రవారం పలుగ్రామాల్లో ఉచిత రక్తపరీక్ష శిబిరాలు నిర్వహించారు. పల్లికుప్పం గ్రామంలో శిబిరాన్ని రెస్కో వైస్‌చెర్మన్ విశ్వనాథ్, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు ఆనందరెడ్డి ప్రారంభించారు. అగ్రహారందిన్నెలో శిబిరం అనంతరం విజలాపురం సిబ్బంది గ్రామంలో పర్యటించి పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు.

సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో కార్తీకదీపాలు


రామకుప్పం సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వద్ద వనాల్లో కార్తీకదీపాలు

రామకుప్పం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): రామకుప్పం పట్టణ శివార్లలోని వళ్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో కార్తీక దీపోత్సవాలు కనులపండువగా సాగుతున్నాయి. శుక్రవారం ఆలయ నిర్వాహకులతోపాటు పలువురు భక్తులు ఆలయం వద్ద, ఆలయం వెనుక గల నక్షత్ర, నవగ్రహ, రాశీ, త్రిమూర్తి వనంలో దీపాలు వెలిగించారు. కార్తీకదీపాలు వెలుగులో వనాలు శోభాయమానంగా దర్శనమిచ్చాయి.

వసతి గృహాల తనిఖీ


ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎంపీడీవో చంద్రశేఖర్‌రెడ్డి

బైరెడ్డిపల్లె, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): బైరెడ్డిపల్లెలోని బీసీ హాస్టల్, కమ్మనపల్లె కస్తూర్బా పాఠశాలను శుక్రవారం ఎంపీడీవో చంద్రశేఖర్‌రెడ్డి, ఏవో ఆనందబాబు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, సమస్యలపై ఆరా తీశారు. అనంతరం బైరెడ్డిపల్లె, తీర్థం, లక్కనపల్లెలో ఆధార్ కేంద్రాలను తనిఖీ చేశారు.

పోలియోపై విద్యార్థులకు అవగాహన


తీర్థంలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

బైరెడ్డిపల్లె, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ పోలియో దినోత్సవం సందర్భంగా మండలంలోని తీర్థం గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పీహెచ్‌సీ వైద్యసిబ్బంది పోలియో చుక్కల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆరోగ్య విద్యాధికారి కాంతమ్మ, ఎంఎల్‌హెచ్‌పీలు సాయిదివ్య, నవీన, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వి.కోట డిప్యూటీ ఎంపీడీవోగా భాస్కర్

వి.కోట, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): వి.కోట డిప్యూటీ ఎంపీడీవోగా భాస్కర్ శుక్రవారం విధుల్లో చేరారు. కొలమాసనపల్లె గ్రేడ్-1 కార్యదర్శిగా పనిచేస్తున్న భాస్కర్ పదోన్నతిపై వి.కోట డిప్యూటీ ఎంపీడీవోగా నియమితులయ్యారు. వి.కోట ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవోగా పనిచేస్తున్న గౌరీశంకర్ పలమనేరుకు బదిలీ కాగా.. ఆయన స్థానంలో రామకుప్పం ఏపీవోగా రవి బదిలీపై వచ్చినట్లు ఎంపీడీవో వెంకటేశ్వరావు తెలిపారు.

గుంతల రోడ్డుకు మరమ్మతు పనులు


పుంగనూరు-బెంగళూరు రోడ్డు పనులు పర్యవేక్షిస్తున్న అధికారులు

పుంగనూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): పుంగనూరు నుంచి బెంగళూరుకు వెళ్లే మార్గంలో మూడు కిలోమీటర్లు అధ్వానంగా గోతులతో ఉన్న రోడ్డుకు శుక్రవారం మరమ్మతు పనులు చేపట్టారు. స్థానిక పుంగమ్మ చెరువు కట్ట, సింగిరిగుంట, ఆరవపల్లె, కత్తార్లపల్లె క్రాసు రోడ్డు వరకు గోతులమయంగా ఉన్న రోడ్డుకు తాత్కాలికంగా మరమ్మతు పనులు చేశారు. చిత్తూరు ఆర్అండ్‌బీ ఎస్ఈ సురేశ్‌కుమార్ బాబు, ఆర్అండ్‌బీ అధికారులు, టీడీపీ నాయకులు పరిశీలించారు.

ప్రజా సమస్యలపై సకాలంలో స్పందించాలి

సదుం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ యంత్రాంగం సకాలంలో స్పందించాలని, స్థానిక ప్రజాప్రతినిధులు సహకరించాలని ఎంపీడీవో రాధారాణి సూచించారు. శుక్రవారం స్థానిక మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీడీవో అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో మండల పరిధిలోని పలు పంచాయతీ సర్పంచులు తమ గ్రామాల్లోని విద్యుత్ సమస్యలు, ఉపాధి పెండింగ్ బిల్లులు వంటి పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవి, తహసీల్దారు ప్రమీల, జడ్పీటీసీ సోమశేఖరరెడ్డి సోమల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ నాయుడు, కో-ఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు

సదుం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక బాలుర గురుకుల పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం అవసరమైన విద్యార్థులకు మందులు, కంటి అద్దాలు అందజేయనున్నట్లు జిల్లా అంధత్వ నివారణ సొసైటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు నరసింహులు, ఆరోగ్య పర్యవేక్షకులు నీలకంఠ, పాఠశాల హెల్త్ ఆఫీసర్ అష్రఫ్, అలీఖాన్, వైద్య సిబ్బంది రషీద్, కళ్యాణి, సుబ్బలక్ష్మి, రమణమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇరు కుటుంబాల మధ్య ఘర్షణ

పుంగనూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఒకరి కోడి మరొకరి ఇంటి వద్ద రెట్టవేసిందనే విషయంపై పుంగనూరు రహ్మత్‌నగర్‌లో రెండు కుటుంబాల మధ్య శుక్రవారం జరిగిన ఘర్షణపై ఎస్ఐ రమణ ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు. స్థానిక రహ్మత్‌నగర్‌లో కాపురముండే భాస్కర్‌నాయుడుకు చెందిన కోడి పక్కనేగల ఖాదర్‌వలీ ఇంటి వద్ద రెట్ట వేయడంతో ఇరు కుటుంబాలు ఘర్షణ పడ్డారు. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు భాస్కర్‌నాయుడు భార్య అనూరాధ, కుమార్తెలు ప్రియదర్శిని, సుమిత్ర, ప్రత్యర్థులు ఖాదర్‌వలీ, రజియా, సుల్తానా, ఖాజాపీర్, నజీరాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

వ్యాన్‌ను ఢీకొన్న లారీ.. డ్రైవర్‌కు గాయాలు



కల్లూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): పులిచెర్ల మండలం కల్లూరు-పీలేరు జాతీయ రహదారి వీఆర్ఆర్ కళాశాల సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు.. అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం నుంచి వేలూరుకి టమోటా లోడ్డుతో వెళుతున్న ఐషెర్ వాహనాన్ని కల్లూరు వీఆర్ఆర్ కళాశాల సమీపంలోని రోడ్డుపై ఆపి డ్రైవర్ హోటల్‌లో భోజనం చేస్తున్నాడు. తెలంగాణ రాష్ట్రం నుంచి తమిళనాడుకు తౌళ్ల లోడ్డుతో వస్తున్న లారీ రోడ్డుపై ఆగి ఉన్న ఐషెర్ వాహనాన్ని వెనుకవైపు ఢీకొంది. పూతలపట్టు మండలం బండపల్లికి చెందిన లారీ డ్రైవర్ రంజిత్ (50) ఎడమ కాలుకు తీవ్రగాయాలయ్యాయి. పీలేరు ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ రైటర్ ఆనంద్ తెలిపారు.

వరసిద్ధుడి సేవలో పాట్నా హైకోర్టు న్యాయమూర్తి



ఐరాల(కాణిపాకం), అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరుణ్‌కుమార్ శుక్రవారం కాణిపాక వరసిద్ధుడిని దర్శించుకున్నారు. ఆయన్ను సూపరింటెండెంట్ కోదండపాణి ఆలయ మర్యాదలతో ఆహ్వానించి స్వామివారి దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. దర్శనానంతరం ఆయన్ను వేదాశీర్వాద మండపంలో వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు, జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ బాలాజీ నాయుడు, చిత్తూరు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

40 ద్విచక్ర వాహనాలు పంపిణీ



ద్విచక్రవాహనాలను రీటైలర్లకు పంపిణీ చేస్తున్న ఆర్ఎస్ఎం సురేంద్ర

చిత్తూరు అర్బన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ ఆచి మసాలా కంపెనీ రీటైలర్లను ప్రోత్సహించేందుకు 40 టీవీఎస్ ద్విచక్రవాహనాలను శుక్రవారం స్థానిక టీవీఎస్ షోరూమ్ ఆవరణంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కంపెనీ ఆర్ఎస్ఎం సురేంద్ర మాట్లాడుతూ తమ కంపెనీ అమ్మకాలను పెంచినందుకు రీటైలర్లను ప్రోత్సహించేందుకు జిల్లాలో 40 ద్విచక్రవాహనాలను అందజేసినట్లు వెల్లడించారు. కంపెనీ ప్రతినిధులు మురళి, ప్రవీణ్, మధుబాబు, టీవీఎస్ షోరూమ్ అధినేత భక్తవత్సలం పాల్గొన్నారు.

చిత్తూరులో జాగ్వార్ షోరూమ్ ప్రారంభం



జాగ్వార్ షోరూమ్ ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న సూర్య ఇంటర్నేషనల్ అధినేత హరినాథబాబు

చిత్తూరు అర్బన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక సుబేదార్ వీధిలో జాగ్వార్ జేడీఎస్ షోరూమ్‌ను ఏపీ, తెలంగాణ రాష్ట్రాల డిస్ట్రిబ్యూటర్, సూర్య ఇంటర్నేషనల్ అధినేత డాక్టర్ హరినాథ్ బాబు శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ 35 సంవత్సరాలుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో జాగ్వార్ శానిటరి వేర్స్, ఫిట్టింగ్స్, గీజర్లు, లైటింగ్ ఫిట్టింగ్లు లేటెస్ట్ డిజైన్లలో అమ్మకాలు చేపడుతున్నట్లు తెలిపారు. జాగ్వార్ ప్రతినిధులు సాయిక్రిష్ణ, వంశీకృష్ణ, సూరిబాబు, విజయ్‌కుమార్, నవీన్ కుమార్, వెంకట్, గిరిశేఖర్, చిత్తూరు శ్రీశివశక్తి ఏజెన్సీస్ అధినేతలు బాలాజీ, శంకర్, గుణ పాల్గొన్నారు.

ఐరాల హైస్కూల్లో అభివృద్ధి పనులకు భూమి పూజ

ఐరాల, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఐరాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాజన్న ట్రస్టు ద్వారా రూ.1.50 కోట్లతో శుక్రవారం అభివృద్ధి పనులకు భూమి పూజను ఓఎస్ఏఐ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓఎస్ఏఐ అధ్యక్షుడు సీతాపతినాయుడు మాట్లాడుతూ పాఠశాల వజ్రోత్సవాల సందర్భంగా పూర్వ విద్యార్థి,ప్రముఖ పారిశ్రామిక వేత్త గల్లా రామచంద్రనాయుడు ఆశీస్సులతో రాజన్న ఫౌండేషన్ ద్వారా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు తెలియజేశారు. వంట గది, భోజనశాలను నిర్మించడానికి భూమి పూజను నిర్వహించినట్లు తెలిపారు. ప్రధాన గేటు వరకు సీసీ రోడ్డును నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రుష్యేంద్రబాబు, హెచ్ఎం వాసుదేవన్, ఐరాల కళాశాల ప్రిన్స్‌పాల్ బేబీశ్వరరెడ్డి, అమరరాజ ప్రతినిధులు ఏడీ.బాలకృష్ణారెడ్డి, రాళ్లపల్లెసతీష్, యువకిషోర్, బద్రీనాథ్, ఎస్ఎంసీ ఛైర్మన్ మహబూబ్‌బాషా, అన్నయ్యనాయుడు, రాజేష్‌రెడ్డి రమేష్‌బాబు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

చిత్తూరు అర్బన్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): నగర పరిధిలోని సాంబయ్యకండ్రిగ- కట్టమంచి రోడ్డులో ఆక్రమణలను టౌన్‌ప్లానింగ్ అధికారులు శుక్రవారం తొలగించారు. రోడ్డును ఆక్రమించి కట్టిన భవనాలతో పాటు ప్రహరీలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నాగేంద్ర, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిల్వ గోదాములో తనిఖీలు

చిత్తూరు అర్బన్, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థ పరిధిలోని గిరింపేటలోని ప్లాస్టిక్ కవర్ల నిల్వ గోదాముపై నగరపాలక అధికారులు ఆకస్మిక దాడులు చేశారు. కమిషనర్ నరసింహప్రసాద్ ఆదేశాల మేరకు శుక్రవారం ప్రజారోగ్య విభాగం అధికారులు గిరింపేట పగడమానువీధిలోని ప్లాస్టిక్ గోదాముపై దాడి చేశారు. నిషేధించిన సుమారు 150 కిలోల సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌ను సీజ్ చేశారు. అనంతరం జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మేస్త్రీలు పాల్గొన్నారు.

పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు



క్షీరసముద్రం, జీఎంఆర్‌పురం మధ్య వాగు

శ్రీరంగరాజపురం, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): ఎస్ఆర్ పురం మండలంలో గురు వారం రాత్రి కురిసిన వర్షానికి వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. జీఎంఆర్ పురం, పాపిరెడ్డిపల్లి, పాతపాళ్యం ఎగువకమ్మ కండ్రిగ, మిట్టకండ్రిగ, డీకే.కండ్రిగ గ్రామాలవారీ రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇక్కడ వంతెన నిర్మించాలని గ్రామస్తులు సంవత్సరాలుగా కోరుతున్నారు.

తహసీల్దార్ గుర్రప్పకు సన్మానం

పాలసముద్రం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): నూతన తహసీల్దార్ గుర్రప్పను ఆయన కార్యాలయంలో శుక్రవారం పెనుమూరు మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ అరుళ్‌నాథన్, టీడీపీ నాయకులతో కలిసి శాలువా కప్పి సన్మానించారు. మండల అభివృద్ధికి, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సాంబశివన్, శేఖర్‌రాజు, నవీన్‌చౌదరి, రోసినాయుడు, దామోదరరాజు, బాలాజీనాయుడు పాల్గొన్నారు.

మంత్రిని కలసిన మాల కార్పొరేషన్ డైరెక్టర్



వెదురుకుప్పం, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): మంత్రి నాదెండ్ల మనోహర్‌ను తిరుపతిలోని పద్మావతి నిలయంలో శుక్రవారం మాల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, జీడీ నెల్లూరు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న కలిశారు. ఆయన వెంట నియోజకవర్గ జనసైనికులు ఉన్నారు.

రోడ్లపై వరద.. రాకపోకలకు అవస్థలు



ఇ.ఆర్.కండిగ - ఎ.వెంకటాపురం మధ్య రోడ్డుపై ప్రవహిస్తున్న ఇ.ఆర్. కండిగ చెరువునీళ్లు

గంగాధరనెల్లూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): వర్షాల కారణంగా మండలంలోని వివిధ చోట్ల చెరువులు నిండిపోగా ఆ నీళ్లు ప్రధానరోడ్లపైన ప్రవహిస్తున్నాయి. ప్రజల రాకపోకలకు అగచాట్లు పడుతున్నారు. మండలంలోని ఇ.ఆర్.కండిగ చెరువు, వీరకనెల్లూరు, అగరమంగళం గ్రామాల చెరువులు నిండిపోయి ఆ నీళ్లు మొత్తం ఇ.ఆర్.కండిగకు సమీపంలోని చెరువుకాల్వలో సాగుతున్నాయి. ఈ నీళ్లన్నీ ఇ.ఆర్.కండిగ - ఎ.వెంకటాపురం మధ్యలో తారురోడ్డుపై ప్రవహిస్తున్నాయి. ద్విచక్రవాహనదారులు, పాదచారులు అవస్థలు పడ్డారు. ఆవలకొండ పరిసర ప్రాంతాల నుంచి నీరు పొలాలు మీదుగా కండిగ దళితవాడ వద్ద రోడ్డుపై నిల్వ చేరింది. అలాగే తూగుండ్రం చెరువు, అంబోదరపల్లె చెరువు, కడపగుంట చెరువు, ఎల్లాపల్లె చెరువులు మొరవ పోతున్నాయి. ఈ నీళ్లన్నీ ఎల్లాపల్లె వంకరోడ్డుపై సాగుతున్నాయి. రాకపోకలకు ఇబ్బందిగా మారింది.



కండిగవద్ద నీరు నిలవకుండా చర్యలు

కండిగ దళితవాడ వద్ద వర్షపునీళ్లు రోడ్డుపై నిల్వ లేకుండా ఎక్స్‌కవేటర్‌తో కాలువ తవ్వి పైపులు వేసి పక్కకు మళ్లించారు. దీంతో రోడ్డుపై వాహనాలు ఇబ్బందులు లేకుండా సాగాయి. పంచాయతీ కార్యదర్శి శిరీష, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నియాజ్ అలీ, పందిరి శంకర్, నీరజాక్షులురెడ్డి తదితరులు దగ్గరుండి పనులు చేయించారు.

ఒరవకాలువకు గండి.. నీట మునిగిన పంట



కొటార్వేడు సమీపంలో గండిపడిన ఒరవకాలువ - నీట మునిగిన చెరకు పంట పొలాలు

వెదురుకుప్పం, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కురిసిన వర్షంతో ఒరవకాలువకు గండి పడి లోతట్టు పంటలు మునిగిపోయాయి. ఈ ఘటన కార్వేటినగరం మండలం కొటార్వేడు వద్ద శుక్రవారం జరిగింది. కొటార్వేడు పెద్ద చెరువుకు రెడ్డిచెరువు, చిన్నక్కమ్మ చెరువు, పెద్దక్కమ్మ చెరువు, అయ్యోరు చెరువు, కళ్యాణమ్మ చెరువు తదితర చెరువుల కలుజుల నీరు ఒరవ కాలువ ద్వారా చేరుతుంది. అయితే నీటి ప్రవాహాన్ని తట్టుకోలేక ఒరవకాలువకు గండి పడింది. దీంతో 50 ఎకరాలకు పైగా మునిగి పోయింది.

పట్టించుకోలేదు

ఒరవకాలువకు గండిపడే ప్రమాదం ఉందని ఈ ఏడాది జూలై 18న ఇరిగేషన్ ఏఈకి, కలెక్టరుకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం వల్లనే పంట మునిగిపోయిందని కొటార్వేడుకు చెందిన రైతు ఎస్.సోమశంకర్ విచారం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఆ ఒరవకాలుగ గట్టుపై కొటార్వేడు గ్రామానికి చెందిన ఎస్.లోకేశ్, సాయి, చంద్రయ్య దౌర్జన్యంగా రోడ్డు వేస్తున్నారని దీనికి ప్రభుత్వ బిల్లులు చెల్లించరాదని ఫిర్యాదులో పేర్కొన్నామని తెలిపారు. క్షేత్రస్థాయి అధికారులు సమస్యను పరిష్కరించకుండా పరిష్కరించినట్లు జిల్లా ఉన్నతాధికారులకు తప్పుడు నివేదిక పంపించారని రైతు పేర్కొన్నారు. తప్పుడు నివేదిక ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

వర్షంతో కొంత మోదం-కొంత ఖేదం



కార్వేటినగరం మండలం పద్మసరస్సు గిరిజన కాలనీ వద్ద గండి పడ్డ కాలువ

వెదురుకుప్పం, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల కురిసిన వర్షంతో కొంత మోదం-కొంత ఖేదం నెలకొంది. వర్షం వల్ల చెరువులు, కుంటలు నిండిపోయాయి. కలుజులు ప్రవహిస్తు న్నాయి. కాలువలు, వాగులు, వంకలు ప్రవహించాయి. ఈ నేపథ్యంలో రహదారులపై వంకలు, వాగులు ప్రవహించడం వల్ల వెదురుకుప్పం మండలంలో పలుచోట్ల రాకపోకలకు ఇబ్బందులు వచ్చాయి. వెదురుకుప్పం మండల పరిధిలోని యనమలమంద కాలనీకి చెందిన భారతి పూరిల్లు వర్షం వల్ల కూలిపోయింది. బొమ్మయ్యపల్లె పంచాయతీ రెడ్డి చెరువు నుంచి వచ్చే సప్లయ్ చానల్‌కి గండి పడింది. దీంతో లోతట్టు ఉన్న మామిడి తోటల్లోకి నీరు చేరింది. ఇసుక మేటలు ఏర్పాడ్డాయి. ఈ విషయం ఎమ్మెల్యే థామస్ దృష్టికి వెళ్లడంతో అధికారులతో మాట్లాడి గండి పూడ్పించారు. బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మహేశ్వరపురానికి వెళ్లే మట్టిరోడ్డు అధ్వానంగా తయారైంది. కార్వేటినగరం పెద్దహరిజనవాడలోని చిన్నక్క పూరిల్లు పడిపోయింది. తెలుగుదేశం పార్టీ నాయకులు మురళీమోహన్, రవికుమార్, అనిల్ తదితరులు బాధితురాలిని పరామర్శించారు. సమస్యను ఎమ్మెల్యే థామస్ దృష్టికి తీసుకెళ్లారు. కార్వేటినగరం మండలం పద్మసరస్సు గిరిజన కాలనీ సమీపంలో కట్టుకాలువకు గండిపడి నీరు వృథాగా పోయింది.

వృద్ధురాలి ఆచూకీ లభ్యం

ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు తెలిపిన కుటుంబసభ్యులు



కుటుంబ సభ్యులతో కుప్పమ్మ

బంగారుపాళ్యం,అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): నాలుగు రోజుల క్రితం కనిపించకుండా పోయిన కుప్పమ్మ(60) ఆచూకీ లభ్యం కావడంతో కుటుంబసభ్యులు శుక్రవారం ఆనందం వ్యక్తం చేశారు. బంగారుపాళ్యం దళితవాడకు చెందిన చిన్నబ్బ భార్య కుప్పమ్మ నాలుగు రోజుల నుంచి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల గాలించారు. ఆచూకీ లభించలేదు. దీంతో ఆమె కుమారుడు రెడ్డెప్ప పోలీసులకు ఫిర్యాదు చేశాడు. 'వృద్ధురాలి అదృశ్యం' అనే వార్త ఆంధ్రజ్యోతి దినపత్రికలో శుక్రవారం ప్రచురితమైంది. ఈ వార్తను చూసిన గుడిపాల మండలానికి చెందిన కొందరు ఫోన్ ద్వారా కుప్పమ్మ ఆచూకీని ఆమె కుమారుడు రెడ్డెప్పకు తెలియజేశారు. దీంతో కుటుంబ సభ్యులు గుడిపాల బస్టాప్ వద్దకు చేరుకుని ఆమెను బంగారుపాళ్యంకు తీసుకొచ్చారు. ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు.

అనారోగ్యంతో బాధపడుతున్న బాలుడికి ఆర్థికసాయం



బాలుడు వెంకటేష్‌తో పాటు తల్లి నీతూకు డబ్బును అందజేస్తున్న పార్థసారథినాయుడు

గంగాధరనెల్లూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతున్న బాలుడికి చిత్తూరు నగరానికి చెందిన మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పార్థసారథినాయుడు ఆర్థికసాయం అందించారు. గంగాధరనెల్లూరు మండలం తూగుండ్రం పంచాయతీ బాలయ్యకొత్తూరు గ్రామానికి చెందిన నీతూ, నరసింహారెడ్డి దంపతుల కుమారుడు వెంకటేష్ (10) ఏడాది కాలంగా లివర్ సమస్యతో బాధపడుతున్నాడు. ఈ విషయంపై ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఈ నెల 13వతేదీన 'దాతలారా . . నా బిడ్డను కాపాడండి' అనే శీర్షికతో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ కథనానికి పార్థసారథి నాయుడు స్పందించి శుక్రవారం గ్రామానికి వెళ్లి బాలుడు వెంకటేష్ తల్లి నీతూకు రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని పార్థసారథినాయుడు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెనుమూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నియాజ్‌అలీ, తూగుండ్రం టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నీరజాక్షులురెడ్డి, ఉపాధ్యక్షుడు రాఘవేంద్ర పాల్గొన్నారు.

కూలిన ఇంటిగోడలు



శ్రీరంగరాజపురం, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): గత రాత్రి కురిసిన భారీ వర్షానికి మండల పరిధిలో ఎస్ఆర్ పురం గ్రామానికి చెందిన జోజమ్మ పూరి గుడిసె గోడ కూలిపోయింది. ఇంట్లోని వస్తువులు దెబ్బతిన్నాయి. జోజమ్మ సోషియల్ మీడియా ద్వారా ఈ సమస్యను తెలియజేశారు. స్పందించిన ఎమ్మెల్యే థామస్ వెంటనే కలెక్టర్ సుమిత్‌కుమార్‌తో ఫోన్లో మాట్లాడారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం ద్వారా రూ.50వేల ఆర్థికసాయంతో పాటు కనీస సదుపాయాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా ఆమె శుక్రవారం కలెక్టర్‌ను స్వయంగా కలిసి ఆదుకోవాలని కోరింది. కలెక్టర్ స్పందిస్తూ ఆమెకు తగిన సాయం అందించాలని మండల అధికారులను ఆదేశించారు.

ఎమ్మెల్యే ప్రజా దర్బార్‌కు 12 వినతులు

చిత్తూరు సిటీ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే ప్రజాదర్బార్‌కు 12 వినతులు వచ్చాయి. శుక్రవారం స్థానిక లక్ష్మీనగర్ కాలనీలోని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ కార్యాలయంలో ' ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించారు. మేయర్ అముద ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ శ్రీధర్, ఎంఈ వెంకటరామిరెడ్డి, డీఈ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన


చిత్తూరు సిటీ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): సత్యసాయి శత జయంతి సందర్భంగా విద్యార్థులకు సీపీఆర్ (గుండె సమస్య వచ్చినపుడు తీసుకునే ప్రథమ చికిత్స)పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. శుక్రవారం స్థానిక కట్టమంచి ఉన్నత పాఠశాలలో రెడ్‌క్రాస్ స్టేట్ ట్రైనర్ చిరంజీవి సీపీఆర్ చేసే విధానాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ, సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు మధుసూధనం, మెడికల్ ఇన్‌చార్జ్ జీకే మనోహర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఉరుస్తున్న ఆరోగ్య ఉపకేంద్రం



పెనుమూరు, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): పెనుమూరు మండలంలోని శాతంబాకం ఆరోగ్య ఉపకేంద్రం వానకు ఉరుస్తోంది. భవనం పాతది కావడంతో పైకప్పు నుంచి నీరు కారుతోంది. గోడలు పూర్తిగా తడిసి ఎర్త్ వస్తోందని సిబ్బంది తెలిపారు. మందులు, పరికరాలు తడిసిపోయి పనికిరాకుండా పోతున్నాయని విచారం వ్యక్తం చేశారు.

బండపల్లి రోడ్డుకు మోక్షం ఎప్పుడో..!



తెగిన బండపల్లి రోడ్డు

పెనుమూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తూపల్లి నుంచి బండపల్లి, చిన్న కలికిరికి వెళ్లే రహదారి వర్షాలకు కొట్టుకుపోయింది. ఎన్టీఆర్ జలాశయానికి పూతలపట్టు, పాకాల, దామలచెరువు నుంచి వచ్చే ప్రధాన కాలువ నీవానది ఈ మార్గం ద్వారానే సాగుతుంది. భారీ వర్షాలు పడిన ప్రతిసారీ ఈ రోడ్డు కొట్టుకుపోవడంతో పలు గ్రామాలకు రాకపోకలకు అంతరాయం కలగడం సాధారణమైపోయింది. ఆ గ్రామాల వారు సుమారు 10 కిలో మీటర్ల దూరం ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ రహదారికి శాశ్వత పరిష్కారం చూపాలని సుమారు 10 గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి: డీవైఈవో

పెనుమూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : గత ఏడాది కన్నా ఈ ఏడాది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషిచేయాలని డీవైఈవో ఇందిర పేర్కొన్నారు. శుక్రవారం ఆమె పెనుమూరు హైస్కూల్లో పెను మూరు, పూతలపట్టు మండలాల్లో ఉన్న ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఎంఈవోలు రాజేంద్రన్, భాస్కర్‌నాయుడు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రత్యేక జాతీయ సమగ్రత శిబిరానికి నగరి విద్యార్థిని

నగరి, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): మేఘాలయ రాష్ట్రంలో జరగే ప్రత్యేక జాతీయ సమగ్రత శిబిరానికి నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని హరిప్రియ ఎంపికయ్యారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ మాట్లాడుతూ మేఘాలయ రాష్ట్రంలోని తుర అనే ప్రాంతంలో అక్టోబరు 31 నుంచి నవంబరు 11వ తేదీ వరకు జరిగే కార్యక్రమంలో హరిప్రియ పాల్గొంటుందని తెలిపారు. ఎన్‌సీసీ కో-ఆర్డినేటర్ భాస్కర్ ఇతర అధ్యాపకులు హరిప్రియను శుక్రవారం అభినందించారు.

కూలిన పూరిల్లు

నిండ్ర, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని కైపాకం బీసీ కాలనీలో సుమారు 16 పక్కా గృహాలు కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గురువారం రాత్రి ఓబులయ్యకు చెందిన పక్కా గృహం కూలిపోయింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

కట్టమంచిలో రోడ్డుపై కూలిన వృక్షం

చిత్తూరు సిటీ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక కట్టమంచిలో తిరుపతి - చిత్తూరు రోడ్డుపై గురువారం అర్ధరాత్రి భారీ వృక్షం రోడ్డుకు అడ్డంగా కూలి పోయింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది పోలీస్, అగ్నిమాపకశాఖ, మున్సిపల్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చి అప్రమత్తం చేశారు. సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది వృక్షాన్ని తొలగించి ట్రాఫిక్ పున రుద్ధరించారు. సీఐ నిత్యబాబు, ఎంహెచ్‌వో లోకేష్, ఎమ్మెల్యే పీఏ కుమారస్వామి పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజం నిర్మిద్దాం

బంగారుపాళ్యం, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఐసీటీసీ కౌన్సిలర్ బాబు అన్నారు. శుక్రవారం తగ్గువారిపల్లె అంగన్వాడీ కేంద్రంలో కోర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధర్యంలో హెచ్ఐవీ, ఎయిడ్స్, టీబీ వ్యాధుల పట్ల మహిళలకు అవ గాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 రోజులకు పైగా జ్వరం, దగ్గు, విరేచనాలు, చర్మవ్యాధి లక్షణాలుంటే ప్రభుత్వ ఆస్పత్రిలోని ఐసీటీసీ కేంద్రంలో సంప్రదించాలని కోరారు. టీబీ ప్రాజెక్టు సూపర్‌వైజర్ శివకుమార్, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన జనసేన కార్యదర్శి



విజయపురం, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్‌ను శుక్రవారం తిరుపతిలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన కార్యదర్శి స్వామినాథన్ కలిసి శాలువాతో సత్కరించారు.

ఢిల్లీలో ఆర్గానిక్ మేళాకు హరిక్రిష్ణారెడ్డి

పెనుమూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) న్యూ ఢిల్లీలోని భారత కళామండపంలో ఈనెల 30, 31వ తేదీల్లో నిర్వహించే ఆర్గానిక్ మేళాకు పెనుమూరు వాసికి ఆహ్వానం అందింది. మండలంలోని దాసరపల్లి గ్రామానికి చెందిన ప్రకృతి వ్యవసాయం చేస్తూ అనేక అవార్డులు అందుకున్న హరిక్రిష్ణారెడ్డికి ఆహ్వానం అందింది. ఈయన 2020లో ఉపరాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

బస్సు ఢీకొని ఆవు మృతి

యాదమరి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): చెన్నై - బెంగళూరు జాతీయ రహదారిలోని వరిగపల్లి వద్ద అదే గ్రామానికి చెందిన వళ్లెమ్మ పాడి ఆవు రోడ్డు దాటుతుండగా చిత్తూరు నుంచి బెంగళూరు వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఆవు అక్కడికక్కడే మృతిచెందింది. ఆవు చనిపోవడంతో వళ్లెమ్మ కంటతడి పెట్టుకుంది.

ఎన్‌టీఏ పూతలపట్టు కమిటీ ఏర్పాటు

పూతలపట్టు: నోబుల్ టీచర్స్ అసోసియేషన్ పూతలపట్టు మండల కమిటీని జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా విశ్రాంత ఉపాధ్యాయులు బాలాజీ, బాబు నాయుడు, అధ్యక్షులుగా జగదీశ్వర్ నాయుడు, ప్రధాన కార్యదర్శిగా గణేష్, ఆర్థిక కార్యదర్శిగా చంద్రశేఖర్ నాయుడు, ఉపాధ్యక్షులుగా శేషాద్రి మండడి, కార్యనిర్వాహక సభ్యులుగా యువరాజు, మునస్వామినాయుడు, గౌరవ సలహాదారుగా రామచంద్రనాయుడు, రామానాయుడు, పట్టాభి నాయుడు, నియోజకవర్గ కన్వీనర్‌గా సుబ్రహ్మణ్యం, జిల్లాశాఖ ఉపాధ్యక్షులుగా జార్జిలను ఎన్నుకున్నారు.

బురదమయంగా ఎన్టీఆర్ జలాశయం రోడ్డు



పెనుమూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): కొన్నిరోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎన్టీఆర్ జలాశయం గేట్లు తెరవడంతో అధికారులు వాహనాలను బ్రిడ్జిపైన మళ్లించారు. బ్రిడ్జి దాటిన తర్వాత రోడ్డు మొత్తం గుంతలు పడి ఉండడంతో ప్రస్తుతం పూర్తిగా బురదగా మారిపోయింది. ద్విచక్ర వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. రెండు రోజుల్లో ఇద్దరు ఉద్యోగులు ఆ బురదలో ద్విచక్ర వాహనంపై నుంచి జారి పడిపోయారు. కనీసం మట్టి తోలి బురద లేకుండా చేయాలని ప్రయాణికులు వాపోతున్నారు. ఇటీవలే కలెక్టర్ చెరువుల మరమ్మతులు, ఇతర నీటి సౌకర్యాలకు ప్రత్యేక నిధులు కేటాయించారు. ఆ నిధులను ఇలాంటి పనులకు వెచ్చించాలని స్థానికులు కోరుతున్నారు.



